



# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

రంగారెడ్డి
వికారాబాద్
మేడ్చల్

శనివారం 9 ఆగస్టు 2025 పేజీలు 11


## వైద్య సేవల నాణ్యత పెంపుపై దృష్టి : కలెక్టర్ మను చౌదరి

### జవహర్‌నగర్ పీహెచ్‌సీపై కలెక్టర్ ఆకస్మిక తనిఖీ





**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (ఆగస్టు 8):** కాప్రా మండలంలోని జవహర్‌నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ సీ. ఉమా గౌరీతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ గర్భిణీ స్త్రీల ప్రసూతి పూర్వ పరీక్షలు (ఎఎన్‌సీ) ఎన్ని కేసులు మిస్ అవుతున్నాయో, పరీక్షలకు రాని వారిని ఎలా గుర్తిస్తున్నారో గైనకాలజిస్టు డాక్టర్‌ను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఎఎన్‌సీ పరీక్షలకు రాని వారిని ఆశా వర్కర్లు, ఎఎంసీల ద్వారా గుర్తించి కౌన్సెలింగ్ ఇవ్వాలని సూచించారు. సిజేరియన్ ఆపరేషన్ అవసరం లేకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకునేలా పేషెంట్లకు సలహాలు, సూచనలు అందించాలని వైద్య సిబ్బందికి ఆదేశించారు.తదుపరి ల్యాబొరేటరీని పరిశీలించిన కలెక్టర్ రోజువారీ పరీక్షల సంఖ్య, అందుబాటులో ఉన్న పరీక్షలు, లేని పరీక్షలు ఎక్కడ నిర్వహిస్తున్నారన్న వివరాలను తెలుసుకున్నారు. ఓపీ పేషెంట్ల నమోదు, రిజిస్ట్రేషన్ హిస్టరీ అప్‌డేట్ అవుతోందా అని కూడా పరిశీలించారు.ఆసుపత్రి మొత్తం తిరిగి పరిశీలించిన కలెక్టర్ అవసరమైన మరమ్మతులకు అంచనాలు (ఎస్టిమేట్స్) వేసి తక్షణం పంపాలని మెడికల్ ఆఫీసర్‌ను ఆదేశించారు. రోగులకు అందిస్తున్న సేవలు, సిబ్బంది హాజరు పట్టిక, ఓపీ రిజిస్టర్, డెలివరీ రిజిస్టర్‌ను పరిశీలించి తగు సూచనలు చేశారు.పేద ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రభుత్వం వైద్య శాఖను బలోపేతం చేస్తూ పటిష్ట కార్యాచరణతో ముందుకు సాగుతోందని, జిల్లాలో వైద్య సేవల నాణ్యత పెంపు కోసం కృషి జరుగుతోందని కలెక్టర్ తెలిపారు. సీజనల్ వ్యాధులను దృష్టిలో ఉంచుకొని ఆరోగ్యశాఖ అప్రమత్తంగా ఉందని, ఆరోగ్య కేంద్రాలను పటిష్టంగా పర్యవేక్షిస్తున్నామని చెప్పారు. వైద్య సిబ్బంది సమయపాలన పాటించి, ఆదర్శంగా నిలవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సుష్మ, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన కుల్కచర్ల మార్కెట్ కమిటీ చైర్మన్..



**కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (ఆగస్టు 08):** బీసీలకు విద్య, ఉద్యోగం, రాజకీయాలలో 42శాతం రిజర్వేషన్ సాధన కొరకై ఢిల్లీలోని జంతర్ మంతర్ లో జరిగిన మహా ధర్నాలో పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఢిల్లీకి వెళ్లిన కుల్కచర్ల మండల మార్కెట్ కమిటీ చైర్మన్ బి.ఎస్ ఆంజనేయులు ముదిరాజ్ ధర్నా ముగిసిన అనంతరం తెలంగాణ రాష్ట్ర రేవంత్ రెడ్డిని ఢిల్లీలో ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి తో కలిసి ఆయన మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బిజెపి ప్రభుత్వం బీసీలకు రిజర్వేషన్లు కల్పించకుండా జరుగుతున్న అన్యాయంపై గ్రామ గ్రామాన తెలియజేయాలని తెలిపినట్లు చెప్పారు. అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను గడపగడపకు తీసుకువెళ్లాలని సూచించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చౌడపూర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎల్పటి అశోక్ కుమార్, పరిగి కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

క్రీడా పోటీలు మానసిక ఉల్లాసానికి

## ఎంతో ప్రశాంతతను అందిస్తాయి

**మున్సిపల్ కమీషనర్ కె.అమరేందర్ రెడ్డి**



తుర్కయంజాల్, మేజర్ న్యూస్, (ఆగస్టు 08) : క్రీడా పోటీలు మానసిక ఉల్లాసానికి ఎంతో ప్రశాంతతను అందిస్తాయని తుర్కయంజాల్ మున్సిపల్ కమిషనర్ కె.అమరేందర్ రెడ్డి అన్నారు. మిగతా 2లో

స్వాతంత్ర్య వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు

## అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి...

**- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఆగస్టు 08):** స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు పూర్తి ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. మిగతా 2లో

# వర్ష భాదితులను ఆదుకోండి...

### బిఆర్ఎస్ యువ నాయకులు, రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జి పట్లోళ్ల కార్తీక్‌రెడ్డి








మణికొండ, మేజర్ న్యూస్ (ఆగస్టు 8)ః ఈ మధ్య కురుస్తున్న వర్షాలతో అల్లడిల్లిపోత్తున్న వర్ష భాదితులను ఆదుకొవాలని బిఆర్ఎస్ యువ నాయకులు, రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జి పట్లోల్ల కార్తీక్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మణికొండ మున్సిపల్‌లోని రాత్రి కురిసిన వర్షానికి నీట మునిగిన ఇండ్లను, రోడ్లపై నిలిచిన నీటితో పడుతున్న ఇబ్బందులను సందర్శించి స్థానికులతో మాట్లాడారు. పలుచోట్ల సరుకులను ఉచితంగా పంపిణి చేశారు. ఈ సందర్భంగా కార్తీక్‌రెడ్డి మాట్లాడుతూ శివాలయం గోడ కూలి పక్కనే ఉన్న వాటిపైన కూలడంతో ఆస్తినష్టం జరిగింది కాని, ప్రాణనష్టం జరగలేదని, నష్టపోయిన వారికి గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం 10వేల రూపాయాలు ఇచ్చి ఆదుకున్నట్లుగానే ఇప్పుడు కూడా స్థానికులను ఆదుకోవాలని అన్నారు. మున్సిపల్ అధికారులు జాగ్రత్తలు తీసుకొని వ ర్షపు నీరు ఆగకుండా తూములకు అడ్డంగా ఉన్నవాటిని తొలగించాలని అన్నారు. డ్రైనేజి మూతలు తెరచి ఉండడంతో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రజలకు రక్షణగా ఉండాలని బిఆర్ఎస్ పార్టీ తరుపున డిమాండ్‌చేశరు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్‌నాయకులు సీతారాం దూళిపాళ, మున్సిపల్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
శనివారం
9 ఆగస్టు 2025

# భక్తి పారవశ్యంతో శ్రీ భక్త మార్కండేయ స్వామి రథయాత్ర





జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఆగస్టు 08):జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీలో పద్మశాలి పొదుపు సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం శ్రీ భక్త మార్కండేయ స్వామి రథయాత్రను భక్తి పరవశ్యంతో నిర్వహించారు. రాఖి పౌర్ణమి సందర్భంగా పద్మశాలి కుల బాంధవులు, పొదుపు సంఘం ఆధ్వర్యంలో గత ఏడు సంవత్సరాలుగా శ్రీ భక్త మార్కండేయ స్వామి రథయాత్రను ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా సంఘ సభ్యులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని శ్రీ భక్త మార్కండేయ స్వామి వారికి పూజాది కార్యక్రమాలు నిర్వహించి, రథయాత్రను ప్రారంభించారు. పద్మశాలి సంఘం నుండి ప్రారంభమైన రథయాత్ర పద్మశాలి కుల బాంధవులు పెద్ద ఎత్తున పాల్గొని భక్తి పారవశ్యంతో మార్కండేయ స్వామి భజనలు, కీర్తనలను జపిస్తూ, శ్రీరామ కాలనీలోని శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున మల్లికార్జున స్వామి ఆలయం వరకు కొనసాగించారు. మరుసటి రోజు శనివారం రాఖీ పౌర్ణమి సందర్భంగా పద్మశాలి సంఘం తరపున, శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి ఆలయంలో ఉదయం 9:గంటలకు యజ్ఞోపవీత కార్యక్రమం ఉంటుందని సంఘం యొక్క కమిటీ సభ్యులు తెలిపారు. శ్రీ భక్త మార్కండేయ రథోత్సవం సందర్భంగా ఎలాంటి ఘటనలకు చోటుకాకుండ పహాడీ షరీఫ్ ఇన్స్పెక్టర్ రాఘవేందర్ రెడ్డి ఆదేశాల మేరకు ఎస్ఐ లక్ష్మయ్య పోలీస్ బంధ్బస్తు ఏర్పాటు చేశారు.

# అలుగుపారిన అక్కమ్మ చెరువు – ఆనందంలో గ్రామస్థులు

▸▸ అలుగుపారి నీటి ప్రవాహంలో చేపల కొరకు ఎగబడ్డ గ్రామస్థులు ▸▸ వరదనీటిలో 12 కిలోల చేపను దక్కించుకున్న గుండాల నరేందర్

▸▸ భారీ వర్షానికి చెరువు, కుంటలన్ని జలమై ఆనందం వ్యక్తం చేస్తున్న మండల ప్రజలు



నందిగామ, మేజర్‌న్యూస్ (ఆగస్టు 08): నందిగామ మండలంలో శుక్రవారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. జల్లులతో ప్రారంభమైన వాన ఒక్కసారిగా కుండపోత వర్షంగా మారగా స్థాని కంగా ఉన్న చెరువు, కుంటలు జలమయమయ్యాయి. ఈ సందర్భంగా నందిగామ నుండి వీర్లపల్లి వెళ్లే రహదారికి వరదనీటి ప్రవాహంతో రాకపోకలు స్తంభించాయి. అదేవిధంగా స్థానిక అక్కమ్మ చెరువు అలుగు పారడంతో ప్రజలంతా ఆనందం వ్యక్తం చేస్తూ అలుగువద్దకు చేరుకున్నారు. అలుగునీటి ప్రవాహానికి చేపలు ఎదరేగడంతో చుట్టుపక్కల గ్రామాల ప్రజలు చేపల కొరకు ఎగబడడంతో జాతరను తలపించింది. ఈ సందర్భంగా అరకిలో నుండి సుమారు 12 కిలోల బరువు కలిగిన చేపలను దక్కించుకోగా గుండాల సురేంర్ అనే యువకుడికి 12 కిలోల చేప లభించింది. భారీ వర్షానికి చేరువు కుంటలన్ని జలమయం కావడం పట్ల స్థానికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# అయ్యవారిపల్లి వాగు ప్రవాహంతో నిలిచిన రాకపోకలు

– ప్రజలు అప్రమత్తంగా ఉండాలంటున్న అధికారులు

షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (ఆగస్టు 08): షాద్‌నగర్ నియోజకవర్గంలో కురుస్తున్న వర్షాలకు వాగులు, వంకలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. గురువారం రాత్రి కురిసిన భారీ వర్షానికి ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని అయ్యవారి పల్లి వాగు ప్రవాహం పెరిగింది. దీంతో ఆ రహదారిలో వాహనాల రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. చించోడ్ గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలోనికి వర్షపునీరు చేరుకుంది. ఈ విషయాన్ని తెలుసుకున్న ఫరూఖ్‌నగర్ ఎంపిడివో బన్సీలాల్ సిబ్బందితో కలసి శుక్రవారం అయ్యవారి పల్లి వాగు, చించోడ్ గ్రామాన్ని సందర్శించారు. వాగు సమీపంలోనికి ఎవరూ రాకుండా ఉండటానికి బారికేడ్లు ఏర్పాటు చేయించారు. భారీ వర్షాల కారణంగా వాగు ప్రవాహం పెరిగిందని ప్రజలు వాగు సమీపంలోనికి రాకూడదని ఎంపిడివో తెలిపారు. వర్షాబావ పరిస్థితులు పెరిగిన నేపథ్యంలో వాగు ప్రవాహం అంచనా వేయలేకపోతామని, తద్వారా వాగు ప్రవాహం ఎప్పుడైనా తీవ్ర రూపం దాల్చవ చ్చని తెలిపారు. వాగుమీదుగా నిత్యం ప్రయాణించే ప్రజలు రాకపోకలకు ఇబ్బందులు ఎదుర్కుంటున్నారని తెలిపారు. అయ్యవారి పల్లి గ్రామానికి వెల్లేవారు ఈ వాగు వద్దకు రాకూడదని, రాత్రి సమయాల్లో వాగు ప్రవాహం కనిపించని కారణంగా ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. సమీప గ్రామ ప్రజలు ఈ విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వాగును పరిశీలించిన వారిలో ఎంపివో జయంత్ రెడ్డి, పంచాయితీ కార్యదర్శి భూపాల్ రెడ్డి తదితరులున్నారు.




# వృద్ధురాలికి భరోసా కల్పించిన పాండు ముదిరాజ్



కందుకూరు, మేజర్ న్యూస్ (ఆగస్టు 08): అనా రోగ్య ముతో బాధ పడుతున్న వృద్ధు రాలికి నేనున్నానని మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ పిట్టల పాండు ముది రాజ్ భరోసా కల్పిం చారు. కందుకూరు మండలంలోని దన్నారం గ్రామానికి చెందిన దండు వెంకటమ్మకు ఇద్దరు కొడుకులు ఒక కొడుకు చనిపోగా, మరో కొడుకు అనారోగ్యంతో బాధపడుతున్నాడు. వెంకటమ్మకు షుగర్ వ్యాధి రావడంతో కాలును తొలగించడం జరిగింది. దీనితో పాండు ముదిరాజు స్పందించి శుక్రవారం వెంకటమ్మ గృహానికి వెళ్లి ప్రభుత్వం పెన్షన్ వచ్చేవరకు ప్రతి నెల 2 వేల రూపాయలు ఇస్తానని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు వద్ర రమేష్, మంద నరసింహ, మంద చంద్రయ్య, ఒగ్గు రాజేష్ పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు మొక్కలు నాటి సంరక్షించాలి



ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (ఆగస్టు 08): ప్రతి ఒక్కరూ కాలుష్య నివారణ కోసం మొక్కలు నాటి సంరక్షించే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని మున్సిపల్ కమిషనర్ శంకర్ అన్నారు. పట్టణంలో ఇంటింటికి మొక్కల పంపిణి కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు ఆయన వివరించారు. హరిత మునిసిపాలిటె లక్ష్యంగా, ప్రతి ఇంటికి మొక్కల పంపిణి కార్యక్రమంలో భాగంగా శుక్రవారం 7, 9, 11 వార్డుల్లో మొక్కలు పంపిణీ చేసినట్లు ఆయన చెప్పారు. ఇందులో పండ్ల, పూల మొక్కలు, ఇండోర్ మొక్కలను పంపిణీ చేపట్టి నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ సిబ్బంది సత్యనారాయణ, ఎల్లయ్య, సురేందర్, గౌతమి, రమేశ్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

స్వాతంత్ర్య వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు

# అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి...



**మొదటిపేజీ తరువాయి...** శుక్రవారం కలెక్టరేట్ కార్యాలయ కాన్ఫరెన్సు హాలు నందు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై జిల్లా అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జిల్లా అధికారులు సమన్వయంతో పనిచేస్తూ... ఎలాంటి సమస్యలు తలెత్తకుండా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను జయప్రద్రం చేయాలన్నారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను కలెక్టర్ కార్యాలయ ఆవరణలో నిర్వహించనున్నామని అందుకనుగుణంగా అన్ని ఏర్పాట్లు చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు. వేడుకలకు వచ్చే అతిథికి పోలిసు గౌరవ వందనంతో పాటు వేడుకలలో పోలిసు బందోబస్త్ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ తెలిపారు. వేడుకల సందర్భంగా విద్యుత్ అంతరాయం కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులు నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాలకు ఏర్పాటు చేయాలని సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై సంబంధిత శాఖల అధికారులు స్టాళ్లను ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. ఆరోగ్య, అగ్నిమాపక సిబ్బంది అందుబాటులో ఉండాలని ఆయన తెలిపారు. ఈ సమావేశం లో అదనపు కలెక్టర్‌లు లింగ్యా నాయక్, ఎం.సుదీర్, జిల్లా రెవెన్యూ అధికారి మంగిలాల్, అడిషనల్ ఎస్పి మురళీధర్, ఆర్డిఓ వాసుచంద్ర, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

క్రీడా పోటీలు మానసిక ఉల్లాసానికి

# ఎంతో ప్రశాంతతను అందిస్తాయి

**మొదటిపేజీ తరువాయి...** వంద రోజుల ప్రణాళికలో భాగంగా శుక్రవారం తుర్కయంజాల్ మున్సిపాలిటీ, ఆదిభట్ల మున్సిపాలిటీ అధికారులు, సిబ్బందికి క్రికెట్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీలో తుర్కయంజాల్ మున్సిపల్ టీం విజయం సాధించగా అధికారులు వారికి ట్రోఫిని అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన పెద్ద అంబర్పేట్ మున్సిపల్ కమీషనర్ రవీందర్ రెడ్డి గెలుపొందిన విజేతలకు బహుమతులను అందజేశారు. క్రీడా పోటీలలో గెలుపు ఓటములు సహజమన్నారు. ఈ కార్యక్రమంలో ఆదిభట్ల మున్సిపల్ కమీషనర్ బాలకృష్ణ, తుర్కయంజాల్ మున్సిపల్ డి.ఈ బిక్షపతి, ఏ.ఈ చంద్రశేఖర్ రెడ్డి, టౌన్ ప్లానింగ్ అధికారి దినేష్, ఆర్ఓ శ్రీనివాసులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీ భాగ్యలక్ష్మి ఆలయంలో పూజలు చేసిన ఘనాటే రాజు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఆగస్టు 08):శ్రావణమాసం వరలక్ష్మి వ్రతం సందర్భంగా సామాజిక సంఘకర్త ఘనాటే రాజు చార్మినార్ లో గల శ్రీ భాగ్యలక్ష్మి అమ్మవారి ఆలయంలో పూజలు చేసి అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా ఆలయ పూజారి, రాజుకు అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం ఘనాటే రాజు, ఆలయ పూజారి ప్రకాష్ ను శాలువాతో ఘనంగా సన్మానించారు.

# సాగర్ గౌడ్ జన్మదిన సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు




గండిపేట్ మేజర్ న్యూస్ (ఆగస్టు 08) బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ కార్పొరేటర్ బుర్ర సాగర్ గౌడ్ జన్మదిన సందర్భంగా తలసీమియా వ్యాధితో బాధపడే చిన్నారులకు రక్తదాన చేసిన ఆయన అభిమానులు. రక్తదాన శిబిరంలో సాగర్ గౌడ్ అభిమానులు పాల్గొని స్వచ్ఛందంగా రక్తాన్ని ఇచ్చారు.

# ఏండ్లు గడుస్తున్నా ఇండ్లు రాలేదు...

- డబుల్ ఇళ్ల పేరిట భారీ మోసం. .
- లక్షల రూపాయల వసూల్
- రెండేళ్లుగా దాటవేస్తున్న వైనం
- నాగరాజు ఇంటిముందు

**ఆందోళనకు దిగిన బాధితులు**



**మేడిపల్లి మేజర్ న్యూస్ ఆగస్టు 08:** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మేడిపల్లి మండలం పోలీస్ స్టేషన్ పరిదిలో పీర్జాదిగూడ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని అమృత కాలనీలో నివసించే వెలిశెట్టి నాగరాజు అనే వ్యక్తి తాను డబుల్ బెడ్రూం ల కాంట్రాక్టర్ను అని నాకు పొలిటికల్ లీడర్లు అందరూ తెలునని నమ్మబలికి ప్రతాప సింగారంలో డబుల్ బెడ్రూమ్ ఇండ్లు ఇప్పిస్తానని ఒక్కోరినుంచి లక్షనుంచి రెండు లక్షల రూపాయలను కాజేసిన వైనం. వివరాల్లోకెనితే రెక్కాడితే కాని డొక్కాడని అమాయక ప్రజలకు డబుల్ బెదురూమ్ ఇళ్లు ఇప్పిస్తానని ఆశజూపి సుమారు 50 మంది నుంచి డబ్బులను వసూల్ చేశాడని, ఏండ్లు గడుస్తున్నా ఇండ్లు రాకపోవడంతో దీంతో నాగరాజుని డబుల్ ఇళ్ల విషయం గురించి అడుగగా అప్పుడు ఇప్పుడూ అంటూ గత రెండు సంవత్సరాలుగా కాలయాపన చేస్తువస్తున్నాడని, దీంతో బాధితులు మోసపోయామని గ్రహించి తమ డబ్బులు తిరిగి ఇవ్వ మని కోరడంతో నాగరాజు ఇంట్లో లేకుండా బాదితులకు కనిపించకుండా తప్పించుకుని తిరుగుతున్నాడని బాధితులు తెలిపారు. కాగా శుక్రవారం బాదితులు నాగరాజు ఇంచివద్ద వెళ్లగా అతడు ఇంట్లో కనిపించకపోవడంతో భారీతులు ఆందోళన చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. సొంత ఇంటి ఆశలో అప్పులు చేసి చివరకు మోసపోయామని అవేదన వ్యక్తం చేస్తూ... తమడబ్బులు తమకు ఇప్పించి న్యాయం చేయాలని పలువురిని వేడుకుంటుంన్నారు. కాగా నాగరాజు కుటుంభ సభ్యులు తన భర్తలేని సమయంలో తమ ఇంటి మీదకు వచ్చి న్యూసెన్సు చేస్తున్నారని మేడిపల్లి పోలీసులకు పిర్యాదు చేశారు..

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ జండా ఎగరడం ఖాయం...

- కాంగ్రెస్ దొంగ హామీలను నమ్మొద్దు
- బిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు

**రాయిస్ అహ్మద్ ఖాన్**



**పూడూర్ ,మేజర్ న్యూస్ (ఆగస్టు 8):** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ జెండా ఎగరవేస్తామని ఆ పార్టీ మండల ఉపాధ్యక్షులు రాయిస్ అహ్మద్ ఖాన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 18 నెలల కాంగ్రెస్ పాలనలో రాష్ట్రం అధోగాతి పాలైందని అన్నారు. 100 రోజుల్లో 6 గ్యారంటీలు అమలు చేస్తామని ఒక్కటి కూడా సంపూర్ణంగా పూర్తి చేయలేదని మండిపడ్డారు. ప్రభుత్వం ప్రజల సంక్షేమాన్ని అభివృద్ధిని గాలికి వదిలేసి గాలి మాటలు మాట్లాడుతుందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ సర్కారు గురించి ప్రజలకు ఇప్పుడిప్పుడే అర్థమవుతు ందని తెలిపారు. కళ్యాణ లక్ష్మి తో పాటు తులం బంగారం ఏమైందని ప్రశ్నించారు. ఎంతమందికి ఇచ్చారో చెప్పాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కెసిఆర్ రైతుబంధు నాట్లప్పుడు ఇస్తే కాంగ్రెస్ వచ్చినాక ఓట్లప్పుడు ఇస్తుందని సూచించారు. ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ఇంటింటికి తీసుకుపోవాలని బిఆర్ఎస్ కార్యకర్తలకు సూచించారు. ప్రతి కార్యకర్త ఒక సైనికులు లాగా పనిచేసి అభ్యర్థుల గెలుపుకు సహకరించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ అవినీతి అక్రమాలను ప్రజల్లోకి తీసుకుపోయి ఎండగడతామన్నారు. ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని 100 షరతులు పెడితే పేదోడు ఇల్లు ఎలా కట్టుకుంటారో అని మండిపడ్డారు. ప్రజలు ఇకనైనా ఆలోచించి మంచి నాయకులను ఎన్నుకోవాలని సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికల తర్వాత ఆరు గ్యారెంటీలు ఆగమైపోతాయని తెలిపారు. ఎన్నికల సమయంలో ప్రజలను మభ్య పెట్టడానికి మాత్రమే సంక్షేమ పథకాల నాటకమాడుతున్నట్లు తెలిపారు. ఇకనైనా ప్రజలు అభివృద్ధి సంక్షేమం కోసం పనిచేసే నాయకుడికి అండగా నిలవాలని అన్నారు.

# కార్యకర్తల కుటుంబాలను సమర్పించిన మాజీఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి...



**బొంరాస్ పేట్, మేజర్ న్యూస్ (ఆగస్టు08):** బొంరాస్ పేట మండల పరిధిలోని తుంకిమెట్ల గ్రామం చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు గూని నారాయణ గౌడ్ తండ్రి చిన్నయ్య గౌడ్ గత రెండు రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకొని, శుక్రవారం నాడు మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి, వారి నివాసానికి వెల్లి కుటుంబ సభ్యులను పరామర్శించాడు, అనంతరం ఇటీవల పెరాలసిస్ వచ్చి అనారోగ్యానికి గురైన పార్టీ కార్యకర్త గున్ని దస్తయ్య నివాసానికి వెల్లి ఆయన ఆరోగ్య సమస్యలు, తన బాగోగుల గురించి అడిగి, తెలుసుకొని పరామర్శించారు. పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని భరోసా కలిగించారు. ఈ కార్యక్రమం మాజీ ఎంపీటీసీ తిరుపతయ్య , శివ, భాస్కర్, రాజు, మహేష్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు సురేష్,నెహ్రూ నాయక్, మరియు బాలు నాయక్,కాలు నాయక్,నాని నాయక్, శంకర్ నాయక్, తదితరులు ఉన్నారు .



# జిల్లా రెవెన్యూ అధికారిగా బాధ్యతలు చేపట్టిన మంగీలాల్...



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఆగస్ట్ 08): జిల్లా రెవెన్యూ అధికారిగా మంగీలాల్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. కలెక్టరేట్‌లో జిల్లా రెవెన్యూ అధికారి మంగీలాల్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌ను పూల బొకేతో మర్యాదపూర్వకంగా కలిశారు. మంగీలాల్ వరంగల్ హనుమకొండ జిల్లాలో డిప్యూటీ కలెక్టర్‌గా పనిచేసిన ఆయన వికారాబాద్ జిల్లా రెవెన్యూ అధికారిగా బదిలీపై వచ్చారు.



**ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(ఆగస్టు, 08):** ఘట్‌కేసర్ మున్సిపాలిటీ ఎన్ఎఫ్‌సి నగర్ దత్తాత్రేయ లో శుక్రవారం వరలక్ష్మీ వ్రతం సందర్భంగా మాజీ కౌన్సిలర్ బొక్క సంగీత ప్రభాకర్ రెడ్డి తన నివాసంలో ప్రత్యేక మండపం ఏర్పాటు చేసి లక్ష్మీదేవి విగ్రహాన్ని అలంకరించి పూజలు నిర్వహించారు. కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

# మున్నూరు కాపు సంఘాన్ని మరింత బలోపేతం చేస్తా....

**రాష్ట్ర మున్నూరు కాపు సంఘం వాణిజ్య విభాగం అధ్యక్షుడిగా కొట్ల శంకర్ నియామకం**



**మేడిపల్లి మేజర్ న్యూస్ ఆగస్టు 08 :** మున్నూరు కాపు సంఘాన్ని మరింత బలోపేతం చేస్తూ ముందుకు తీసుకెళ్తానని తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు సంఘం వాణిజ్య విభాగం నూతన రాష్ట్ర అధ్యక్షుడిగా నీయమితులైన కొట్ల శంకర్ అన్నారు. ఈ సందర్భంగా కొట్ల శంకర్ మాట్లాడుతూ... మున్నూరు కాపు సంఘం, కులస్తులకు గత మూడు దశాబ్దాల కాలంగా తన వంతు బాధ్యతగా సేవలందిస్తున్నానని వెల్లడించారు. తనపై నమ్మకంతో రాష్ట్ర కమిటిలో వాణిజ్య విభాగం రాష్ట్ర అధ్యక్షుడిగా నియమించిన రాష్ట్రా అధ్యక్షుడు పుట్టం పురుషోత్తం రావు, రాజ్యసభ సభ్యుడు వృద్దిరాజు రవిచంద్రలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.. మున్నూరు కాపుల వాణిజ్య, వర్తకం, వ్యాపార అభివృద్ధికి తనవంతుగా కృషి చేస్తానని కోట్ల శంకర్ స్పష్టం చేశారు.

# అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు..



లబ్ధిదారులకు ప్రోసిడింగ్ అందిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

**కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (ఆగస్టు 08):** అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు అందిస్తామని ముజాహిద్ పూర్ మాజీ ఉప సర్పంచ్ చంద్రభూపాల్ రావు అన్నారు. శుక్రవారం ముజాహిద్ పూర్ లో అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాలను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రతి నిరుపేద కుటుంబానికి కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సంతోష్, మాజీ వార్డు సభ్యులు గుండా బాల కృష్ణయ్య, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షర్ఫుద్దీన్ స్థానిక నాయకులు కాకి వెంకటయ్య, మోహిన్, కాకి ఆనందం, దాసరి అంజి, కాకి బుగ్గయ్య, చిలుముల భీమయ్య, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ అభివృద్ధి కోసం పనిచేసే పార్టీ బీఆర్ఎస్

## మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్



ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్ (ఆగస్టు 08): నిరంతరంగా తెలంగాణ అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం పనిచేసే పార్టీ ఏదైనా ఉందంటే అది కేవలం బీఆర్ఎస్ పార్టీనేనని షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ సమక్షంలో నందిగామ మండలం నర్సప్పగూడ గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ నేతలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ వారికి పార్టీ కండువాలు వేసి సాద రంగా ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో వైఫల్యం, నాయకత్వ లోపం కారణంగా ఆ పార్టీలో ఉన్న నాయకులు ప్రజలకు సమాదానం చెప్పలేక బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారన్నారు. తెలంగాణలో అధికారం కోల్పోయినప్పటికి మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలు మరచిపోలేకపోతున్నారన్నారు. నర్సప్పగూడ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్‌లో చేరడం సంతోషకరమైన విషయమన్నారు. వారి అభివృద్ధికి తనవంతుగా కృషిచేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నర్సప్పగూడ గ్రామం నుండి నూతనంగా పార్టీలో చేరిన వారు కొడిచెర్ల శ్రీనివాస్, అప్పల యాదయ్య, కొడిచెర్ల వెంకటేశ్, నీరటి యాదయ్య, ఏనుగొండ శేఖర్‌లతో పాటుగా బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వంకాయల నారాయణ రెడ్డి, మాజీ జెడ్పి వైస్ చైర్మన్ ఈట గణేశ్, నర్సప్పగూడ గ్రామ మాజీ సర్పంచ్ గోవిందు అశోక్, నాయకులు సత్యం, భూపాల్, శేఖర్, నటరాజ్, బచ్చలి నర్సింహ్మ, కానుగు అనంతయ్య, పిల్లి శేఖర్, జూపల్లి శంకర్, సంగప్ప తదితరులు పాల్గొన్నారు.

# భక్తిభావాలు, దైవచింతనలతో సమాజంలో శాంతి వెల్లివిరుస్తుంది

## – ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే అంజయ్యాయాదవ్





నందిగామ, మేజర్‌న్యూస్ (ఆగస్టు 08): భక్తిభావాలు, దైవ చింతన లతో సమాజంలో శాంతి వెల్లివిరుస్తుందని ఉమ్మడి మహబూబ్‌నగర్ శాసనమండలి సభ్యులు నగారకుంట నవీన్‌కుమార్‌రెడ్డి, షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్‌లు అన్నారు. ప్రతి ఒక్కరు సమాజ హితాన్ని కాంక్షించి భక్తిభావాలు అలవర్చుకోవాలని వారు కోరారు. నందిగామ మండలం అంతిరెడ్డిగూడ గ్రామపంచాయతి పరిధిలోని జంగోనిగూడ పృధ్వీకాలనీ హనుమాన్ దేవాలయంలో నవగ్రహ విగ్రహ ధాత మార్క కుమార్ యాదవ్ సహకారంతో నూతనంగా నవగ్రహ విగ్రహ ప్రతిష్ట మహోత్సవం ప్రముఖ పూజారి రేవల్లి రాజుశర్మ ఆధ్వర్యంలో శుక్రవారం కాలనీవాసులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్, సర్పంచుల సంఘం జిల్లా మాజీ అధ్యక్షులు జిల్లెల వెంకట్ రెడ్డి, కొత్తూరు మాజీ ఎంపీపీ మధుసూదన్ రెడ్డిలు ముఖ్య అతిధులుగా హాజరై నాయకులు, భక్తులు, కాలనీవాసులతో కలిసి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ హనుమాన్ దేవాలయ వార్షికోత్సవ వేడుకలను వైభవంగా నిర్వహించిన కాలనీవాసులను అభినందించారు. అంతకుముందు కాలనీవాసులు, ఉత్సవ నిర్వాహకులు ముఖ్య అతిధులను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నారాయణరెడ్డి, కొత్తూరు మున్సిపల్ చైర్మన్ లావణ్యదేవేందర్ యాదవ్, పిఎసిఎస్ చైర్మన్‌లు గొర్లపల్లి అశోక్, విట్టల్, మాజీ సర్పంచ్ లు జట్ట కుమార్, గోవింద్ అశోక్, మాజీ ఉప సర్పంచ్ నెక్కొండ కుమార్ గౌడ్, కౌన్సిలర్ కోస్గి శ్రీనివాస్, బిసి సంఘం మండల అధ్యక్షుడు తుమ్మల నర్సింహ్మ యాదవ్, భక్తులు, నాయకులు బాల్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, శివ చారి, ఈశ్వర్ యాదవ్, జనార్దన్ రెడ్డి, విక్రమ్ శర్మ, తుమ్మల జగన్ యాదవ్, శ్రీనివాస్, మంకాల శ్రీశైలం, పృథ్వి కాలనీ వాసులు, భక్తులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

## ★కిసాన్ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు పాపయ్య గౌడ్



మహేశ్వరం, మేజర్ న్యూస్ (ఆగస్టు 08) కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కిసాన్ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు బస్సు పాపయ్య గౌడ్ పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో బిజెపి అధ్యక్షులు టి.యాదిశ్ ఆధ్వర్యంలో బిజెపి మహా సంపర్క్ అభియాన్ లో భాగంగా ఇంటింటికి బిజెపి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలు అంత్యోదయ లక్ష్యంతో సద్వినియోగం చేసుకోవాలని కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకాల గురించి ఇంటి ఇంటి కి వెళ్లి ప్రజలందరికీ అవగాహన కల్పించాలని నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మిద్దె సుదర్శన్ రెడ్డి ,మహేశ్వరం మండల ఎన్నిక ల కన్వీనర్ అనంతయ్య గౌడ్ ,జిల్లా కార్యదర్శి అయిల్లా యాదయ్య గౌడ్ , బీజేవైఎం చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ కుండే వెంకటేష్, కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి సుదర్శన్ యాదవ్, గిరిజన మోర్చా రాష్ట్ర నాయకులు పంతు నాయక్, దేశ్యనయక్, కిసాన్ మోర్చా జిల్లా అధికార ప్రతినిధి యాదయ్య, నందిశ్వర్, బీజేవైఎం మండల అధ్యక్షులు శ్రవణ్, మరియు రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, మండల మాజీ సర్పంచ్ లు, ఎంపీటీసీ లు, బీజేవైఎం నాయకులు, బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇషా ఉమెన్స్ వేర్ బట్టల షాప్‌ని ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్




గండిపేట్ మేజర్ న్యూస్ (ఆగస్టు 08) బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బీజాపూర్ హైవే సన్ సిటీ లో బట్టల షాప్ ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్.

# ఘనంగా ఈదమ్మ దేవత బోనాలు



కొందుర్గు, మేజర్ న్యూస్(ఆగస్టు08): కొందుర్గు మండల కేంద్రంలో శుక్రవారం ఈదమ్మ దేవత బోనాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఈదమ్మ దేవాలయాన్ని మామిడి తోరణాలతో అందంగా అలంకరించారు. ఉదయం నుంచి దేవాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. సాయంత్రం బోనాలతో మహిళలు పురవీధుల గుండా ఉరేగింపుగా బయలుదేరారు. బోనాల ఉరేగింపులో యువకులు నృత్యాలు చేశారు. బోనాలతో ఈదమ్మ దేవాలయానికి చేరుకున్న మహిళలు, ప్రదిక్షలు చేసి, అమ్మవారికి నైవేధ్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపిపి రాజేష్ పటేల్, మాజీ ఎంపిటీసీ కావలి యాదయ్య, శ్రీలక్ష్మీ నర్సింహ్మస్వామి దేవాలయ కమిటి చైర్మెన్ చేవెళ్ల కృష్ణయ్య, వివిధ పార్టీల నాయకులు కందుకంల రాములు గౌడ్, బోయ శంకర్, సురేందర్ గౌడ్, టి నర్సింలు, శేఖర్, సి లింగం, ఈ జగన్ గౌడ్, జిబి కృష్ణ, జి సుదర్శన్ గౌడ్, ఐనాల బాల్‌రాజ్, అంజయ్య, వెంకటయ్య, మల్లేష్ పాల్గొన్నారు.

# పండుగ సాయన్న ఆశయ సాధనకు కృషిచేయాలి

## మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు పిట్టల పాండు



కందుకూరు, మేజర్ న్యూస్ (ఆగస్టు 08): ప్రజా వీరుడు పండగ సాయన్న ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని మండల ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు పిట్టల పాండు అన్నారు. కందుకూరు మండల ముదిరాజ్ మహాసభ ఆధ్వర్యంలో పండుగ సాయన్న జయంతి పురస్కరించుకొని శుక్రవారం మండల కేంద్రంలో పాండు ముదిరాజ్ సాయన్న చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. పండుగ సాయన్న పోరాట పటిమను గుర్తుచేస్తూ పండుగ సాయన్న ఆశయంతో నడవాలని వారి పోరాట స్ఫూర్తిని గుర్తు చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు జయేందర్ ముదిరాజ్, కాకి దశరథ ముదిరాజ్, గౌరవ అధ్యక్షుడు కాకి రాములు, ప్రధాన కార్యదర్శి కొర్వి సురేందర్, ఉపాధ్యక్షులు నల్లి సుదర్శన్, యూత్ అధ్యక్షులు కాకి మధు ముదిరాజ్, మత్స్యకార సంఘం ఉపాధ్యక్షులు పోలమోని లక్ష్మణ్, మత్స్యకార సంఘం ప్రధాన కార్యదర్శి ఉదయ్ ముదిరాజ్, పిట్టల మల్లేష్ ,మేకం శ్రీకాంత్, సుదర్శన్, గోర్రింకల రామకృష్ణ, బాలేష్, వనం సురేష్, యాదయ్య, అనిల్, మల్లేష్, గణేష్, వెంకటేష్ నరసింహా, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# కందుకూరు గ్రామ కురుమ సంఘం అధ్యక్షులుగా పాముల శ్రీశైలం



కందుకూరు, మేజర్ న్యూస్ (ఆగస్టు 08): కందుకూరు గ్రామ కురుమ సంఘము నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అధ్యక్షులుగా పాముల శ్రీశైలం కురుమ,ఉపాధ్యక్షులుఎగ్గిడి గణేష్ కురుమ, కందడి నర్సింహా కురుమ,ప్రధాన కార్యదర్శి పాముల కృష్ణ కురుమ, కోశాధికారి చిందం ప్రశాంత కురుమ,సంయుక్త కార్యదర్శి బండ బీరప్ప కురుమ,సహాయ కార్యదర్శి పాముల రవీందర్ కురుమ,ప్రచార కమిటి ఇమ్మి శ్రీకాంత్ కురుమ,కార్యవర్గ సభ్యులు ఎగ్గిడి రాజు కురుము కందడి లక్ష్మీన్ కురుమ, పాముల బుగ్గ రాములు కురుమ, ఇమ్మిడి శ్రీశైలం కురుమ , పట్నం సురేష్ కురుమ, కార్యక్రమంలోమండల కురుమ సంఘము అధ్యక్షులు అచ్చన పాండు కురుమ, నియోజక వర్గ ప్రధాన కార్యదర్శి ఎగ్గిడి సత్తయ్య కురుమ తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో సీనియర్ జర్నలిస్టు ఆలం మృతి...

● పలువురు జర్నలిస్టుల సంతాపం ● పరామర్శించిన ఎమ్మెల్యే, పలువురు నాయకులు



అనారోగ్యంతో మృతి చెందిన సీనియర్ జర్నలిస్ట్ మహ్మద్ ఆలం (ఫైల్ ఫోటో)

**పరిగి.మేజర్‌న్యూస్(ఆగస్ట్08)**
పరిగి నియోజకవర్గంలో గత మూడు దశాబ్దాలుగా పత్రిక రంగంలో ఉ ర్దూ,తెలుగు భాషలో సియాసత్, విశాలాంధ్ర, ప్రజా శక్తి, వివిధ దినపత్రికలలో పని చేసిన సీనియర్ జర్నలిస్ట్ మహ్మద్ ఆలం(72) గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. శుక్రవారం మ ధ్యాహ్నం ఇంట్లోనే తుదిశ్వాస విడిచాడు. విషయం తెలుసుకున్న జర్నలిస్టులు ఆలం ఇంటికి చేరుకుని ఆయన భౌతికాయానికి నివాళ్ళు అర్పించి ఆయన పత్రిక రంగానికి చేసిన సేవలను గుర్తుచేసుకున్నారు. జాతీయ కౌన్సిల్ సభ్యులుగా, మీడియా అక్రిడేషన్ కమిటి సభ్యులుగా కూడా ఆయన పని చేశారు.

**సీనియర్ జర్నలిస్ట్ ఆలం భౌతికకాయానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే టీఆర్ఆర్....**

పరిగి పట్టణానికి చెందిన సీనియర్ పాత్రికేయులు ఎండీ ఆలం అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న పరిగి ఎమ్మెల్యే, డి.సి.సి అధ్యక్షులు డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి జర్నలిస్ట్ ఆలం భౌతిక కాయానికి నివాళు లర్పించారు. అనంతరం ఆలం కొడుకు రిపోర్టర్ వాజిద్‌ని పరామర్శిస్తూ, కుటుంబానికి ధైర్యాన్ని అందించారు.



సీనియర్ జర్నలిస్ట్ ఆలం భౌతికాయానికి నివాళ్ళు అర్పిస్తున్న ఎమ్మెల్యే టిఆర్ఆర్.




జర్నలిస్ట్ ఆలం కుటుంబాన్ని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే టిఆర్ఆర్.

# అశ్లీల దృశ్యాలను డౌన్లోడ్ చేసి చూసిన, ఇతరులకు షేర్ చేసిన కఠిన చర్యలు తప్పవు

## మోమిన్ పెట్ సిఐ జి. వెంకట్



**మోమిన్ పెట్,మేజర్ న్యూస్ (ఆగస్టు 08):** గత కొద్దికాలంగా కొంతమంది వ్యక్తులు ఆన్‌లైన్ మరియు సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా చిన్నపిల్లల అశ్లీల వీడియోలను డౌన్‌లోడ్ చేసి చూడడం మరియు ఇతరులకు షేర్ చేయడం చేస్తున్నారని ఇలాంటివి జరిగితే అట్టి వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని మోమిన్ పెట్ సీఐ జి. వెంకట్ అన్నారు. శుక్రవారం పోలీస్ సర్కిల్ కార్యాలయంలో ఆయన విలేక రులతో మాట్లాడుతూ.... పోక్సో చట్టం, సమాచార సాంకేతిక చట్టం మరియు ఇతర చట్టాల ప్రకారం ఇవి తీవ్రమైన నేరాలని ఆయన పేర్కొన్నారు. చిన్నపిల్లలపై లైంగిక దాడి లేదా అశ్లీల కంటెంట్‌ను ఎట్టి పరిస్థితుల్లోనూ డౌన్‌లోడ్ చేయకండి, చూడకండి అని అన్నారు.ఇలాంటి చర్యలకు కఠినమైన, జైలు శిక్ష మరియు జరిమానాలు విధించబడతాయి అని తెలిపారు. ఈ నేపథ్యంలో – మోమిన్ పెట్, మర్పల్లి, నవాబ్‌పేట్ పోలీస్‌స్టేషన్లలో ఇప్పటికే కేసులు నమోదు అయ్యాయని ఆయన తెలిపారు. ఇట్టి విషయంపై దర్యాప్తు చేపట్టామన్నారు. సోషల్ మీడియా మరియు ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌లను పోలీసులు నిరంతరం పర్యవేక్షిస్తున్నారు కాబట్టి ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. పిల్లల భద్రత, రక్షణ కోసం ప్రజల సహకారం కోరుకుంటున్నామని అన్నారు. ఎవరికైనా ఇలాంటి కంటెంట్ అందితే, వెంటనే తొలగించి, సమీపంలోని పోలీస్ స్టేషన్ లేదా 1930 నెంబర్‌కు ఫోన్ చేసి తెలపాలని ఆయన కోరారు.

# నేటి యువతకు క్రీడలు ఎంతో అవసరం...

● పీర్జాదిగూడలో స్పోర్ట్స్ హబ్ ప్రారంభం....
● ముఖ్య అతిధులుగా మాజీ మంత్రి మేడ్చెల్ శాసనసభ్యులు మల్లారెడ్డి, పీర్జాదిగూడ మాజీ మేయర్ జక్కా వెంకట్ రెడ్డి





**మేడిపల్లి ,మేజర్ న్యూస్ (ఆగస్టు 08):** నేటి తరం యువతకు క్రీడలు మానసిక ప్రశాంతత కోసం, దేహదారుడ్యానికి ఎంతగానో ఉపయోగ పడుతాయని మాజీ మంత్రి మేడ్చెల్ శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డి, పీర్జాదిగూడ మాజీ మేయర్ జక్కా వెంకట్ రెడ్డి లు అన్నారు. ఈ మేరకు శుక్రవారం పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో క్రికెట్, ఫుట్బాల్, పికిల్‌బాల్, ఈవెంట్స్ సౌకర్యాలతో కూడిన ఆధునిక టర్ఫ్ మరియు క్రీట్ స్పోర్ట్స్ హబ్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, మేడ్చల్ శాసన సభ్యులు చామకూర మల్లారెడ్డి, మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ కొల్తూరి మహేష్, బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి, బోడుప్పల్ బీఆర్ఎస్ అధ్యక్షులు మంద సంజీవరెడ్డి, నాయకులు జావేద్ ఖాన్, యూత్ అధ్యక్షులు ప్రభు, కిరణ్ గౌడ్, కిరణ్ నాయక్, మీసాల కృష్ణ, అంజి తదితరులు పాల్గొన్నారు.



స్పోర్ట్స్ హబ్‌ను ప్రారంభిస్తున్న మాజీ మంత్రి మేడ్చల్ శాసనసభ్యులు మల్లారెడ్డి

# భూభారతి, రెవెన్యూ సదస్సు ఫిర్యాదులు తక్షణమే పరిష్కరించాలి

● అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి ● ఎంసీ పల్లి తహసీల్దార్ కార్యాలయంపై అదనపు కలెక్టర్ తనిఖీ



**షామిర్ పేట,మేజర్ న్యూస్ (ఆగస్టు 8):**
భూభారతి, రెవెన్యూ సదస్సులలో అందిన దరఖాస్తులను ఆలస్యం చేయకుండా పరిష్కరించాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి రెవెన్యూ అధికారులను ఆదేశించారు. శుక్రవారం మూడుచింతలపల్లి తహసీల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన సందర్భంగా, అదనపు కలెక్టర్ భూభారతి ఆన్‌లైన్ ద్వారా, అలాగే రెవెన్యూ సదస్సులలో స్వీకరించిన దరఖాస్తుల పరిష్కార స్థితి గురించి తహసీల్దార్ వెంకట నర్సింహా రెడ్డిను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులు, వాటి పరిష్కారంలో జాప్యానికి గల కారణాలను సమీక్షించిన ఆయన, సాంకేతిక సమస్యలు ఉంటే వెంటనే క్లియర్ చేసుకోవాలని ఆయన సూచించారు.

# కోరిన కోర్కెలు తీర్చే పోచమ్మ తల్లి...

● గ్రామ దేవతల అనుగ్రహం ప్రజలకు అవసరం ● పర్వతాపూర్‌లో వైభవంగా పోచమ్మ తల్లి విగ్రహ పునః ప్రతిష్ఠపాన



**మేడిపల్లి మేజర్ న్యూస్ ఆగస్టు 08 :**
కోరిన కోర్కెలు తీర్చే చల్లని తల్లి పోచమ్మ అమ్మవారని మాజీ మంత్రి మేడ్చెల్ శాసన సభ్యులు చామకూర మల్లారెడ్డి అన్నారు. ఈ మేరకు పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పర్వతాపూర్ నందు భక్తి శ్రద్దల నడుమ పురాతన దేవాలయంగా పేరుగాంచిన శ్రీ శ్రీ శ్రీ పోచమ్మ తల్లి విగ్రహ పునః ప్రతిష్ఠ మహోత్సవం వైభవంగా జరిగింది. పోచమ్మ దేవాలయ ప్రాంగణం భక్తుల హర్షధ్వనులతో మార్మోగింది. పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న భక్తులు భగవంతుని ఆశీస్సులు పొందాలని కోరుకున్నారు. అనంతరం హాజరైన భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఆలయ కమిటీ సభ్యులు నిర్వహించడం జరిగింది. ఈ పవిత్ర వేడుకలలో నగర మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు కొల్తూరి మహేష్, బొడిగే స్వాతి కృష్ణ గౌడ్, బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి, బోడుప్పల్ బీఆర్ఎస్ అధ్యక్షులు మంద సంజీవరెడ్డి, సీనియర్ నాయకులు కొత్త రవి గౌడ్, జావేద్ ఖాన్, యూత్ అధ్యక్షులు ప్రభు, యాసారం శ్రీనివాస్, కిరణ్ గౌడ్, మీసాల కృష్ణ, శ్రీనివాస్, నరేందర్ రెడ్డి, కిరణ్ నాయక్, అమర్ పటేల్, అంజి తదితరులు పాల్గొన్నారు.



# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత



**దోమ, మేజర్‌న్యూస్ (ఆగస్టు 08):** గుండాల్ మాల దారా సువర్ణకి గుండాల కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పి.రామచంద్రారెడ్డి వికారాబాద్ డీసీసీ అధ్యక్షుడు పరిగి ఎమ్మెల్యే టి. రామ్మోహన్ రెడ్డి కృషితో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును రూ. 18,000 అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కాంగ్రెస్ కార్యకర్తలు దోమ దస్తయ్య మాల శ్రీను గుడిసె అంజలయ్య ఇడిగి మల్లేష్ గౌడ్ కర్రె కాశప్ప కోతి శ్రీను దస్తయ్య చెన్నయ్య పాల్గొన్నారు.

# బిజెపి నాయకుల అవకాశవాద రాజకీయాలను ప్రజలు విశ్వసించరు

▶▶ పదేండ్ల బిఆర్ఎస్ పాలనలో భష్టుపట్టిన తెలంగాణ ఆర్థిక స్థితిగతులను సరిచేసుకుంటూ ప్రజలకిచ్చిన హామిలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్న కాంగ్రెస్ ప్రజాప్రభుత్వంపై బిజెపి నాయకుల ఆరోపణలు తగవు ▶▶ ప్రజల మద్ధతుతో జడ్.పి.టి.సిగా, ఎమ్మెల్సీగా, ఎమ్మెల్యేగా నేడు ముఖ్యమంత్రి స్థాయికి ఎదిగిన రేవంత్‌రెడ్డిని పలుమార్లు పోటీచేసినా ప్రజామోదం పొందలేనివారు విమర్శిస్తుంటే జనం నవ్వుకుంటున్నారు ▶▶ బిజెపికి చెందిన ఇద్దరు కేంద్ర మంత్రులుండి కూడ తెలంగాణలో నయా పైసంత అభివృద్ధికి కృషి చేశారేమో ఆ పార్టీ నాయకులు సమాధానం చెప్పాలి ▶▶ 42%బీసి రిజర్వేషన్లకు బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మద్ధతిస్తామంటుంటే.. ఆ పార్టీ స్థానిక నాయకులు వ్యతిరేకత వ్యక్తం చేయడం వారి ద్వంద నీతికి నిదర్శనం ▶▶ పింఛన్ల పంపిణిపై ఆగస్టు 15న కాంగ్రెస్ ప్రభుత్వం స్పష్టతనిస్తున్నదని తెలిసి కొందరు బిజెపి నాయకులు ఆదరబాదరగా మాడ్గులలో కాంగ్రెస్ ప్రభుత్వంపై చేసిన విమర్శలను ప్రజలు నమ్మేస్థితిలో లేరు : యూత్ కాంగ్రెస్ అసెంబ్లి అధ్యక్షులు గాదెమోని దళపతిగౌడ్



మాడ్గుల, మేజర్‌న్యూస్ (ఆగస్టు 08): తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఆవిర్భావ అనంతరం పదేండ్ల బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో అప్పుల కుప్పగా మారిన రాష్ట్ర ఆర్థిక స్థితిగతులను సరిచేసుకుంటూ ప్రజలకిచ్చిన హామిలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్న కాంగ్రెస్ ప్రజాప్రభుత్వంపై బిజెపి నాయకుల ఆరోపణలు తగవని యువజన కాంగ్రెస్ కల్వకుర్తి అసెంబ్లి అధ్యక్షులు గాదెమోని దళపతిగౌడ్ అన్నారు. ప్రజల మద్ధతుతో జడ్‌పిటిసిగా, శాసనమండలి సభ్యులుగా, ఎమ్మెల్యేగా నేడు ముఖ్యమంత్రి స్థాయికి ఎదిగిన సి.ఎం రేవంత్‌రెడ్డిని పలుమార్లు ప్రజాక్షేత్రంలో ప్రజల ఆమోదం పొందలేని నాయకులు విమర్శిస్తుంటే జనం నవ్వుకుంటున్నట్లు ఆయన దుయ్యబట్టారు. మాడ్గుల మండల కేంద్రంలో ఈనెల 7న కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ నేతలపై బిజెపి నాయకుల విమర్శలను శుక్రవారం దళపతిగౌడ్ తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పాలకుల తప్పిదాలతో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ అగమ్యగోచరంగా వున్నా కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం తెలంగాణలో గతంలో ఏ ప్రభుత్వం అమలుచేయని విధంగా అర్హులైన రైతులందరికి ఏకకాలంలో 2లక్షల రూపాయల లోపు పంటరుణాల మాఫీ చేసినట్లు తెలిపారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామిల్లో భాగంగా ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సు, 500 రూపాయలకే వంటగ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు వంటి పథకాలే కాకుండ ప్రభుత్వ ఉద్యోగాల భర్తీతో నిరుద్యోగుల జీవితాల్లో వెలుగులు నింపినట్లు దళపతిగౌడ్ తెలిపారు.పార్టీలతో నిమిత్తం లేకుండ ఇండ్లులేని నిరుపేదలకు ప్రతి నియోజకవర్గానికి 3500 చొప్పున కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు మంజూరుచేస్తుంటే జీర్ణించుకోలేక బిజెపి నాయకులు కాంగ్రెస్‌పై బురదజల్లజూడడం తగదన్నారు. కేంద్ర క్యాబినెట్‌లో తెలంగాణనుండి బిజెపికి చెందిన ఇద్దరు మంత్రులున్నప్పటికి రాష్ట్ర అభివద్ధికి ఎన్ని నిధులు తెచ్చారో, బిజెపి పాలిత రాష్ట్రాల్లో నిరుపేదలకు ఎన్ని ఇండ్లు మంజూరుచేశారో ఆ పార్టీ నాయకులు వివరించాలన్నారు. అంతేగాకుండ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం మూడు దఫాలుగా అధికారం చేపట్టినప్పటికి ప్రధాని నరేంద్రమోది ప్రజల బ్యాంకు ఖాతాల్లో జమచేస్తామన్న 15 లక్షల రూపాయలు ఏమయ్యాయో బిజెపి నాయకులు ప్రజలకు సమాధానం చెప్పాలని దళపతిగౌడ్ డిమాండ్ చేశారు.విద్య, ఉద్యోగ, రాజకీయ, సామాజికరంగాల్లో బీసిలకు జరుగుతున్న నష్టాన్ని గుర్తించిన కాంగ్రెస్ బీసిలకు 42శాతం రిజర్వేషన్ల సాధనకు బిజెపి తెలంగాణ అధ్యక్షుడు మద్ధతిస్తామంటుంటే స్థానిక బిజెపి నాయకులు మాత్రం బిసి రిజర్వేషన్లను వ్యతిరేకించడం వారి ద్వందనీతికి నిదర్శనమన్నారు. ఫింఛన్ల పంపిణీపై కాంగ్రెస్ ప్రభుత్వం ఈనెల 15న స్పష్టతనిస్తున్నట్లు తెలిసే కొందరు బిజెపి నాయకులు ఆదరబాదరగా మాడ్గులలో కాంగ్రెస్ ప్రభుత్వంపై, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై అర్థం లేని ఆరోపణలతో అవకాశవాద రాజకీయాలు చేయజూసినా ప్రజలు వారి మాటలు నమ్మేస్థితిలో లేరని దళపతిగౌడ్ ఎద్దేవా చేశారు. మాడ్గుల మండలం నాగిల్ల వరకు సాగునీటిని అందించే కెఎల్ఐ పూర్తికి గత ప్రభుత్వం నిధులు కేటాయించకపోవడంతో కాంట్రాక్టర్లు పనులు ఆపేస్తే, కాలువల్లో కంపచెట్లు మొలువగా ప్రస్తుత కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ప్రత్యేక చొరవతో కెఎల్ఐ భూనిర్వాసిత రైతులకు పరిహారం అందజేయడం మొదలు అసంపూర్తి పనులు కొనసాగుతున్నట్లు దళపతిగౌడ్ వివరించారు.. అంతేగాకుండ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డిల సహకారంతో మాడ్గుల మండలాభివృద్ధికి కోట్ల రూపాయల నిధుల మంజూరుకు కృషిచేస్తున్న మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి, టిపిసిసి కార్యదర్శి సూధిని రాంరెడ్డిలను విమర్శించడం బిజెపి నాయకుల దివాళాకోరు రాజకీయాలకు నిదర్శనమని ఆయన మండిపడ్డారు. ఇప్పటికైనా వాస్తవాలు గుర్తించి కాంగ్రెస్‌ను విమర్శించడం మాని అభివృద్ధికి బిజెపి సహకరించాలని దళపతిగౌడ్ హితవుపలికారు.

## వరలక్ష్మీ వ్రత కథను ఆలకించండి, కథ ద్వారా గ్రహించవలసినది ఏమిటి...?



జిల్లేడు– చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( ఆగస్టు: 8) ప్రతిఏటా ఆషాఢ శుద్ధ ఏకాదశి నుంచి కార్తీక మాసం లో శుద్ధ ఏకాదశి వరకు శ్రీ మహావిష్ణువు యోగ నిద్రలో ఈ నాలుగు నెలలు ఉంటారు కనుక, మన అమ్మా లక్ష్మీదేవి లోకపరిపాలన చేస్తుంది. ఆమ్మా లక్ష్మీదేవి అన్ని తానై పరిపాలన చేస్తుంది. ఈ శ్రావణ మాసంలో మహిళలు ఈ నాలుగు నెలలు భక్తి శ్రద్ధలతో పూజలు చేస్తారు. అందుకు ఆమ్మ అడిగిన వరాలను ఇచ్చేస్తుందని, అందుకే ఈ శ్రావణ మాసంలో అమ్మా వారిని వరలక్ష్మి అని పేరువచ్చింది అని అంటారు. ఈ వరలక్ష్మి వ్రతం స్త్రీలకు మాత్రమే సంబంధం కాదని,. స్త్రీ ఉంటేనే కుటుంబ మంటారు. స్త్రీ లేకుంటే కుటుంబమే కాదంటారు. స్త్రీ కుటుంబానికి ములస్థంబం లాంటిది. అట్టి స్త్రీ మూర్తి ఒక పూజకు నిచ్చయం అయిందంటే వరలక్ష్మి వ్రతం ఆచరించిన వారికి, భార్య భర్తలు కలసి వ్రతం చేయాలి. ఇంట్లో ఉన్న పిల్లలు పెద్దలు పూజ లో పాల్గొనాలి. కథలో స్త్రీ పేరు చారుమతి, మంచి మనసు కలదని భావిస్తారు. ప్రతి స్త్రీ మూర్తి అత్తమామల ను, తల్లిదం డ్రులను మంచిగా చూసుకుంటే అమ్మవారు దయ కరుణ ఉం టుందని, లేక వారిని మంచిగా చూసు కుంటే అమ్మవారు దయ చుపదని గ్రహించాలి. మండల పరిధిలో నీ గుబ్బం పల్లి, చౌదరి గూడెం, జిల్లేడు, పద్మా రం, వీరన్న పెట్ తదితర గ్రామాల్లో వరలక్ష్మి వ్రతం. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



## భారీ వర్షానికి జలమయమైన జల్‌పల్లి రోడ్లు

★సమస్యను పరిష్కరించిన మున్సిపల్ కమిషనర్ వెంకట్రామ్






జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఆగస్టు 08):గత రాత్రి గురువారం కురిసిన భారీ వర్షానికి జల్ పల్లి ప్రాంతంలో ఉన్న లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. ఈ నేపథ్యంలో మున్సిపల్ కమిషనర్ బి వెంకట్రామ్, సంబంధిత అధికారులతో కలిసి సమీక్షించి, తక్షణ చర్యలు చేపట్టారు. జల్ పల్లి మున్సిపల్ కమిషనర్, అధికారులు, సిబ్బందితో కలిసి రాత్రి 10: గంటల నుండి 12 గంటల వరకు సమస్యను పరిష్కరించడానికి చర్యలు తీసుకున్నారు. లోతట్టు ప్రాంతాలలో జలమయమైన నీటిని బయటికి పంపించడానికి, రోడ్ల మరమ్మత్తులు చేయడానికి అవసరమైన చర్యలు చేపట్టారు. భారీ వర్షం కారణంగా గత రాత్రి జల్ పల్లి ప్రాంతంలో ఉన్న నబిన్ కాలనీ, శ్రీరామ కాలనీ తదితర ప్రాంతాలలో నిలిచిన నీటిని తొలగించి, రోడ్లపై పేరుకుపోయిన చెత్తను తొలగించడానికి చర్యలు తీసుకున్నారు. లోతట్టు ప్రాంతాలలో నివసించే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, అవసరమైన సహాయక చర్యలు అందిస్తామన్నారు. అంతేకాకుండా భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు తలెత్తకుండా దృష్టి సారిస్తామన్నారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రజలకు వివరించాలి

–మండల అధ్యక్షులు మున్నూర్ శ్రీకాంత్



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (ఆగస్టు 8) ః కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు వివరించాల్సిన బాధ్యత బీజేపీ కార్యకర్తలపై ఉందని బీజేపీ మండల అధ్యక్షులు మున్నూర్ శ్రీకాంత్ అన్నారు. శుక్రవారం చేవెళ్ల మండలంలోని తంగడపల్లి, మడికట్టు గ్రామాల్లో బీజేపీ ఇంటింటా మహా సంపర్క్ అభియాన్ కార్యక్రమం నిర్వహించి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... కేంద్ర ప్రభుత్వ సంక్షేమాభివృద్ధి ఫలాలను ప్రజలకు వివరించి ప్రజలతో మమ్మేకం కావాలన్నారు. ఈకార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా మాజీ కార్యదర్శి గుండన్నగారి వెంకట్‌రెడ్డి, నాయకులు ప్రభాకర్‌రెడ్డి, తాటికొండ కరుణాకర్‌గౌడ్, రామస్వామి, శ్రీకాంత్‌రెడ్డి,మాధవరెడ్డి, విక్రమ్‌రెడ్డి, ఎరుకల శ్రీనివాస్, మహేందర్, వెంకట్‌రెడ్డి, మాణిక్యరెడ్డి, ఈశ్వర్, సిద్ధార్థ మహేందర్‌రెడ్డి, అనిల్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

## అందరం సోదరభావంతో కలిసిమెలిసి ఉండాలి

–ఏబీవీపీ శంషాబాద్ విభాగ్ కన్వీనర్ సూర్యప్రకాష్




చేవెళ్ల, మేజర్‌న్యూస్ (ఆగస్టు 8) ః నీకు నేను రక్షా నీవు నాకు రక్షా మనందరం దేశానికి రక్షా అని ఏబీవీపీ శంషాబాద్ విభాగ్ కన్వీనర్ కళ్లెం సూర్యప్రకాష్ అన్నారు. శుక్రవారం అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఏబీవీపీ చేవెళ్ల నగర శాఖ ఆధ్వర్యంలో వివేకానంద కళాశాల, కస్తూర్భాగాంధీ పాఠశాలలో రక్షాబంధన్ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఏబీవీపీ శంషాబాద్ విభాగ్ కన్వీనర్ కళ్లెం సూర్య ప్రకాష్ మాట్లాడుతూ.... అన్నాచెల్లెలి బంధానికి ప్రతీక రాఖీ పండుగ అని అన్నారు. విద్యార్థులలో సోదర సోదరీమణి భావం, కులమత భేదం లేకుండా విద్యార్థుల్లో ఐక్యత భావం కోసం, సమాజం పట్ల మనమంతా ఒకటే కుటుంబం అనే భావంతో ఉండాలన్నారు. విద్యార్థులకు మన సాంస్కృతి, సంప్రాదయాలను తెలియజేసేందుకు రక్షాబంధన్ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. మనలో ఎవరికి ఆపద వచ్చిన అందరం కలిసిమెలిసి పోరాడాలని, అన్నాచెల్లె, అక్కాతమ్ముడు అనే భావంతో మెలగాలన్నారు. ఈకార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు నిఖిత, మల్లేశ్, జైపాల్, నితీష్,హారిక, విద్యార్థి నాయకులు తదితరులు ఉన్నారు.

## భక్తిశ్రద్ధలతో వరలక్ష్మీ వ్రతాలు



ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (ఆగస్టు 08): ఆమనగల్లు పట్టణంలో శ్రీ సత్య సాయి సేవ సమితి కన్వీనర్ దొంతు శ్రీను వాస్ ఆధ్వర్యంలోశుక్రవారం భగవాన్ శ్రీ సత్య సాయి బాబా మందిరంలో శ్రీ వరలక్ష్మి వ్రతాలను మహిళా భక్తులు పాల్గొని భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా మందిర పరిసరాలు భక్తులతో కిటకిటలాడాయి , ఆలయ నిర్వాహకులు మందిరాన్ని విద్యుత్ దీపాలు ,పూలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. ఆలయ ప్రాంతమంతా ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. అనంతరం మహా మంగళహారతి, వ్రతాల అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో దొంతుపుల్లయ్య, దొంతు విశ్వనాథం, సంజీవ్ కుమార్, నా గిల్ల లింగం (చంటి), కృష్ణారెడ్డి, కాసోజురాము, ఎన్ ఆర్ ప్రభాకర్, గుర్రం సురేష్, మూర్తి , అప్పం తిరుపతయ్య, బ్రహ్మం, పోలిశెట్టి శ్రీను, నాగిళ్ల శంకర్, పల్లె అల్లాజిగౌడ్, నారాయణ సాగర్, పాపిశెట్టి రాము, దొంతు సంధ్య, శైలజ, సైదులుగౌడ్, అలివేలు, అనిత, దొంతు విజయలక్ష్మి, దాస అరుణ, జ్యోతి, సింధు, దాస శ్రీను, శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

# వంద రోజుల ప్రణాళికలో నాగారం ఈతవన అభివృద్ధి వేగం

## 10 ఎకరాల్లో ఈత చెట్ల నాటడానికి స్థల పరిశీలన పూర్తి



**కీసర,మేజర్ న్యూస్ (ఆగస్టు,08):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న వంద రోజుల ప్రణాళికలో భాగంగా, నాగారం మున్సిపాలిటీ పరిధిలో చేపట్టిన ఈతవన అభివృద్ధి కార్యక్రమాలు విజయవంతంగా కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో శుక్రవారం మున్సిపల్ కమిషనర్ ఎస్. భాస్కర్ రెడ్డి, మల్కాజిగిరి ఎక్సైజ్ శాఖ సుపరెండెంట్ నవీన్ కుమార్ లతో కలిసి ఈత చెట్ల నాటడానికి తగిన స్థలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా,కమిషనర్ మాట్లాడుతూ, సుమారు 10 ఎకరాల విస్తీర్ణంలో ఈత చెట్ల నాటడానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు జరుగుతున్నాయని తెలిపారు. భవిష్యత్‌లో ఈ ఈతవనాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దడం లక్ష్యమని, పచ్చదనం పెంపుతో స్థానిక ఆర్థిక వ్యవస్థకు బలమైన మద్దతు లభిస్తుందని పేర్కొన్నారు.

ఈ ప్రాజెక్ట్ ద్వారా కల్లు గీత కార్మికులకు కొత్త అవకాశాలు లభిస్తాయని, స్థానికంగా పెంచే ఈత చెట్లు ఉత్పత్తి చేసే కల్లు, పండ్లు, ఉప ఉత్పత్తులు స్థిరమైన ఆదాయ వనరుగా మారి వారి ఆర్థిక స్థితిని మెరుగుపరుస్తాయని ఆయన అన్నారు. స్థల పరిశీలన కార్యక్రమంలో మున్సిపల్ డీఈ ఇంజినీర్ సంతోష్ కుమార్, మేనేజర్ సురేశ్ రెడ్డి, జి. బాలమల్లేష్‌తో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు. అదనంగా, మున్సిపాలిటీ పరిధిలోని ఖాళీ స్థలాల్లో మరిన్ని మొక్కలు నాటే కార్యాచరణ త్వరలో ప్రారంభిస్తామని అధికారులు వెల్లడించారు.

# పండుగ సాయన్న జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి

## - మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు వెంకటయ్య ముదిరాజ్



ధారూర్,మేజర్ న్యూస్ ఆగస్టు 8): పండుగ సాయన్న జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు వెంకటయ్య ముదిరాజ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో పండుగల సాయన్న జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆ నాటి నిజాం సర్కారును ఎదిరించి పోరాడిన వ్యక్తి తెలంగాణ బందుకుగా పిల్వబడిన వ్యక్తి పండుగ సాయన్న అని అన్నారు. దొరల, భూస్వాములకు వ్యతిరేకంగా ఉద్యమం ఉవ్వెత్తున చేసి పేదవారికి పెండ్లీలు చేసిన వ్యక్తి పండుగ సాయన్న ఉన్నారు. కావున ఆగస్టు 8న ప్రతి సంవత్సరం అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో పండుగల సాయన్న చిత్రపటాన్ని పెట్టి జయంతిని జరిపించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా హైదరాబాద్ లోని ట్యాంక్ బాండ్ పై పెద్ద ఎత్తున పండుగ సాయన్న విగ్రహం ఏర్పాటు చేయాలని ముదిరాజ్ సంఘం తరఫున ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ముదిరాజ్ సంఘం నాయకులు లింగంపల్లి అశోక్ ముదిరాజ్, బోయిని అంజయ్యముదిరాజ్, స్టేషన్ ధారూర్ మాజీ సర్పంచ్ తిరుపతయ్య ముదిరాజ్, ధారూరు గ్రామ కమిటీ అధ్యక్షులు రామా లక్ష్మీనారాయణ ముదిరాజ్, అన్ని గ్రామాల ముదిరాజ్ ప్రజా ప్రతినిధులు ముదిరాజ్ బంధువులు పాల్గొన్నారు.

# "చెత్తలోని ప్రమాదం - టెక్నాలజీతో నివారణ"

● స్మార్ట్ వేస్ట్ మేనేజ్‌మెంట్‌పై ఆరు రోజుల ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం ముగింపు

● కీసర హెూలీ మేరీ ఇనిస్టిట్యూట్‌లో ప్రత్యేక సెమినార్

**కీసర,మేజర్ న్యూస్(ఆగస్టు,08):**
కీసర మండలంలోని హెూలీ మేరీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ కాలేజీలో, ఆల్ ఇండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ – ట్రైనింగ్ అండ్ లెర్నింగ్ అకాడమీ ఆధ్వర్యంలో ఆరు రోజులపాటు నిర్వహించిన ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం "స్మార్ట్ వేస్ట్ మేనేజ్‌మెంట్ టెక్నిక్స్" శిక్షణ కార్యక్రమం శుక్రవారం ముగిసింది. ముగింపు సమావేశానికి ముఖ్య అతిథులుగా ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ కె. నవీన్ కుమార్, ఆర్‌సీఐ శాస్త్రవేత్త మల్లికార్జున హాజరయ్యారు. ప్రపంచం ఎదుర్కొంటున్న వ్యర్థాల నిర్వహణ సవాళ్లను అధిగమించేందుకు AI, ML, IoT, డేటా అనలిటిక్స్ సాంకేతికతల ప్రాముఖ్యత, పనితీరును అతిథులకు అధ్యాపక బృందం వివరించింది. చెత్తలో చిన్న ఇనుప ముక్కలు మిళితం అవడం, వాటిని వేరు చేయకపోవడం వల్ల పక్షులు, మూగజీవులు ప్రమాదాలకు గురయ్యే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని, స్మార్ట్ వేస్ట్ మేనేజ్‌మెంట్ ద్వారా ఈ సమస్యలను సమర్థవంతంగా అధిగమించవచ్చని నిపుణులు సూచించారు. కార్యక్రమం విజయవంతంగా నిర్వహించినందుకు కళాశాల ఛైర్మన్ డాక్టర్ అరిమంద సిద్ధార్థ రెడ్డి, ప్రిన్సిపాల్ డా. జేబివి సుబ్రమణ్యం, నిర్వాహకులు డా. ఎ. సతీష్ కుమార్, డా. కృష్ణ హరి, డా. ధరణాసి ప్రసాద్‌లను శాలువాలతో సన్మానించారు.




**శిక్షణ కార్యక్రమంలో అధ్యాపకులకు స్వాగతం..**

# బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేసితే రూ.5 వేల జరిమానా

## పరిసరాల పరిశుభ్రత అందరూ పాటించాలి

## : కమిషనర్ ఎం.ఎన్.ఆర్. జ్యోతి

శామీర్‌పేట, మేజర్ న్యూస్ (ఆగస్టు 8):బహిరంగ ప్రదేశాల్లో చెత్తను పడేస్తే జరిమానా మాత్రమే కాకుండా కఠిన చర్యలు తీసుకుంటామని తూముకుంట మున్సిపల్ కమిషనర్ ఎం.ఎన్.ఆర్. జ్యోతి హెచ్చరించారు. శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలోని దేవరయంజాల్‌లో ఖాళీ స్థలంలో చెత్త వేసిన వ్యక్తులకు రూ.5 వేలు జరిమానా విధించారు. ఈ సందర్భంగా కమిషనర్ జ్యోతి మాట్లాడుతూ, గతంలో కూడా ఇటువంటి సంఘటనలపై జరిమానాలు విధించామని గుర్తుచేశారు. "బహిరంగ ప్రదేశాల్లో, చెరువుల వద్ద చెత్త వేయకండి. స్వచ్ఛ ఆటోలలోనే చెత్తను వేయండి. ప్రతి ఒక్కరూ తమ చుట్టుపక్కల పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం పౌర బాధ్యత" అని ఆమె స్పష్టం చేశారు.



**చెత్తకు జరిమానా వేస్తున్న మున్సిపల్ సిబ్బంది..**

# ఈకేవైసీ తప్పనిసరి

## దోమ హెచ్.పీ గ్యాస్ డీలర్ జి.విష్ణువర్ధన్ రెడ్డి



**దోమ, మేజర్‌న్యూస్ (ఆగస్టు 08):** ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం కింద గ్యాస్ తీసుకున్న వినియోగదారులు ఈకేవైసీ తప్పనిసరిగా చేసుకోవాలని దోమ హెచ్.పీ గ్యాస్ డీలర్ జి.విష్ణువర్ధన్ రెడ్డి తెలిపారు. దోమ మండల పరిధిలో ఉన్న ప్రధానమంత్రి ఉజ్వల యోజన (పియంయువై) గ్యాస్ వినియోగదారులుగా ఉండి ఈ కేవైసీ వేలి ముద్ర చేయని వారు ఎవరైతే ఉన్నారో వాళ్ళు దోమ శ్రీ దత్త సాయి గ్యాస్ ఏజెన్సీ హెచ్.పి. గ్యాస్ కార్యాలయంలో కానీ, మీ గ్రామానికి వచ్చే సిలిండర్ డెలివరీ బాయ్ దగ్గర గానీ ఈకె వైసి. పూర్తి కానీ వారు పూర్తి చేసుకోవాలన్నారు. అదేవిధంగా ఈకేవైసీ చెయ్యని వారి కనక్షన్ ను తొలగించబడుతుందని అదేవిధంగా ప్రభుత్వానికి చెందిన మీ దగ్గర ఉన్న సిలిండర్, రెగ్యులేటర్రికవరీ చేయబడుతుందని హెచ్.పీ గ్యాస్ డీలర్ విష్ణువర్ధన్ రెడ్డి తెలిపారు.

# నూతన గృహ ప్రవేశంలో పాల్గొన్న పరిగి మార్కెట్ కమిటీ డైరెక్టర్ పి. అన్నపూర్ణమ్మ ప్రభాకర్ రెడ్డి



దోమ, మేజర్‌న్యూస్ (ఆగస్టు 08): దోమ మండల పరిధిలోని గుండాల్ గ్రామంలోని మాజీ ఎంపిటిసి అంజిలమ్మ,వెంకటయ్య నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న, పరిగి మార్కెట్ కమిటీ డైరెక్టర్ పి. ప్రభాకర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శివెంకటేష్,అంబేద్కర్ సంఘం నాయకులు దోమ దస్తప్ప కర్రే చెన్నయ్య, డప్పు అంజయ్య, మాజీ ఎంపిటిసి హోటల్ బాలప్ప, జర్నలిస్ట్ బోయిని చెన్నయ్య, తదితరులు పాల్గొన్నారు.

# నూతన గృహప్రవేశంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు



**దోమ, మేజర్ న్యూస్ (ఆగస్టు 08):**
దోమ మండల పరిధిలోని గుండాల్ గ్రామంలోని మాజీ ఎంపిటిసి అంజిలమ్మ,వెంకటయ్య నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న దోమల కాంగ్రెస్ పార్టీ నాయకులు సొసైటీ చైర్మన్ ఆగిరాల యాదవ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ, బంగ్లా యాదయ్య గౌడ్, పరిగి మార్కెట్ కమిటీ డైరెక్టర్ పి. ప్రభాకర్ రెడి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాఘవేందర్ రెడ్డి, గ్రామస్తులు మల్ రెడ్డి, వెంకటేష్, మాజీ ఎంపీటీసీ హోటల్ బాలప్ప, దస్తప్ప, కర్రే చెన్నయ్య, డప్పు అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

# వివాహ వేడుకల్లో దోమ మండల బిఆర్‌యస్ నాయకులు



**దోమ,మేజర్‌న్యూస్(ఆగస్టు08):** దోమ మండల పరిధిలోని బొంపల్లి–మోత్కుర్ గ్రామాలకు చెందిన మల్లేష్ యాదవ్ –మంజుల వివాహం ఎస్ జీ గార్డెన్లో శుక్రవారం జరిగింది. ఈ వివాహానికి దోమ మాజీ సర్పంచ్ కె. రాజిరెడ్డి బొంపల్లి మాజీ ఎంపీటీసీ రాగపురం రాములు బిఆర్ఎస్ నాయకులు పాల్గొని నూతన వదువరులను ఆశీర్వదించారు.

# ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించేందుకు పోలింగ్ కేంద్రాలకు బూత్ స్థాయి ఏజెంట్లను తప్పనిసరిగా నియమించాలి...

## జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ వెల్లడి

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఆగస్టు 08):ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించేందుకు పోలింగ్ కేంద్రాలకు బూతు స్థాయి ఏజెంట్లను తప్పని సరిగా నియమించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సూచించారు. శుక్రవారం కలెక్టర్ ఛాంబర్ లో పోలింగ్ స్టేషన్ ల హేతుబద్ధీకరణకు సన్నాహాలు, కొత్త పోలింగ్ స్టేషన్ ఏర్పాటు తో పాటు భవనాల గుర్తింపు తదితర అంశాలపై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ తో కలిసి జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజకీయ పార్టీలనుద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ... పోలింగ్ కేంద్రాల్లో బూతు స్థాయి ఏజెంట్ల ప్రాధాన్యత ఎంతో అవసరమని, వంద శాతం ఏజెట్ల నియామకానికి ప్రత్యేక చొరవ చూపాలన్నారు. ఏజెంట్ల నియామకం ఆగస్టు 14 లోపు పూర్తి చేయాలన్నారు. పోలింగ్ కేంద్రంలో 1200 మంది కంటే ఎక్కువ మంది ఓటర్లు ఉండకూడదనే నిబంధనల మేరకు ఎన్నిక కమిషన్ అనుమతి మేరకు పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయవలసి ఉంటుందని ఆయన తెలిపారు. జిల్లాలో 118 పోలింగ్ కేంద్రాలలో 1200 కు పైగా ఓటర్లు ఉన్నట్లుగా గుర్తించి సిద్ధంగా ఉంచినట్లు కలెక్టర్ తెలిపారు. ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులు చేసుకునే విధంగా ప్రజలకు చేరే విధంగా



చూడాలని కలెక్టర్ సూచించారు. 100 సంవత్సరాలు పూర్తయిన ఓటర్లను గుర్తించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. కుటుంబం లోని ఓటర్లు ఒకే పోలింగ్ కేంద్రంలో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని రాజకీయ పార్టీల ప్రతినిధులు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులు, ఏవైనా సందేహాలు, డూప్లికేట్ ఓటర్ల వివరాలతో పాటు 4 నియోజక వర్గాల ఎన్నికల రిటర్నింగ్ అధికారుల దృష్టికి తీసుకు వెళ్లాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ నేమత్ అలీ, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడి రామ్ రెడ్డి,వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.



# భక్తి, శ్రద్దలతో వరలక్ష్మీ వ్రతాలు



వరలక్ష్మీ వ్రతం నిర్వహిస్తున్న మహిళలు

**కొందుర్గు, మేజర్ న్యూస్(ఆగస్టు08):** శ్రావణ మాసంలో మూడవ శుక్రవారం సందర్భంగా మండలంలోని అన్ని గ్రామాల్లో వరలక్ష్మీ వ్రతాలను మహిళలు భక్తి, శ్రద్దలతో నిర్వహించారు. వరలక్ష్మీ వ్రతం సందర్భంగా ఇండ్లను, పూజ మందిరాలను మహిళలు శుభ్రం చేసుకొని, ఉదయం నుంచి సాయంత్రం వరకు తమకు వీలైన సమయాల్లో వరలక్ష్మీ వ్రతాలను చేశారు. వరలక్ష్మీ వ్రతం అనంతరం వ్రతానికి వచ్చిన మహిళలకు తమకు తోచిన విధంగా పసుపు, కుంకుమ, పండ్లు, తమలపాకులు, వక్కలతో కూడిన వాయనాలను అందజేశారు. అలాగే ప్రసాదాలను పంపిణి చేసి, వరలక్ష్మీ వ్రతం చేసిన మహిళలు ఉపవాస దీక్షలను విరమించారు. తమ కుటుంబాలపై అమ్మవారి ఆశీసులు ఉండాలని మహిళలు కోరుకున్నారు. కొన్ని ఇండ్లల్లో మహిళలే పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. మరికొన్ని ఇండ్లల్లో పూజారులతో మహిళలు వరలక్ష్మీ వ్రతాలను చేయించారు. ఈ సందర్భంగా పూజారులు వరలక్ష్మీ వ్రతం విశిష్టతను వివరించారు. వరలక్ష్మీ వ్రతం కేవలం మహిళలకే సంబంధించిది కాదని, మొత్తం కుటుంబానికి సంబంధించిందని, వరలక్ష్మీ వ్రతంలో భార్యాభర్తలు కలిసి కూర్చొని పూజా కార్యక్రమాన్ని నిర్వహించాలని తెలిపారు.





అన్నా చెల్లెళ్ళ అనుబంధం, అక్కా తమ్ముళ్ల అనురాగానికి ప్రతీక రక్షబంధన్ అని సెరినిటి పాఠశాల ముఖ్య కార్యదర్శి నోముల వసంత పేర్కొన్నారు.రాఖీ పౌర్ణమి పురస్కరించుకొని నాగారం మరియు రాంపల్లి సెరినిటి పాఠశాల ల విద్యార్థులు ఒకరికొకరు రాఖీలు కట్టుకొని నేను నీకు రక్ష, నాకు నీవు రక్ష మనిద్దరం కలసి దేశానికి రక్ష, అని ప్రతిజ్ఞ చేశారు.ఈ సందర్భంగా విద్యార్థులకు రక్షాబంధన్ యొక్క విశిష్టలను తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండంట్ నోముల జంగిరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.... **కీసర, మేజర్ న్యూస్**

# రోడ్డు ఇలా.. ప్రయాణం ఎలా?

## చినుకు పడితే చాలు రోడ్డంతా జలమయం

**కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (ఆగస్టు 08):** చిన్న వర్షం పడితే చాలు రోడ్డంతా జలమయం అవుతుంది. ఈ రోడ్డు మీద నుంచి ప్రయాణం సాగించాలంటే ఆయా గ్రామాల ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మండల పరిధిలోని హన్యా నాయక్ తండా, ఈర్య నాయక్ తండాకు వెళ్లే రోడ్డంతా గుంతలు గుంతలుగా ఏర్పడి ఉండడంతో ఈ రోడ్డుపై వెళ్లే వాహనదారులు, తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు. ఈ రోడ్డున మరమ్మత్తులు చేయాలని గతంలో చాలా సార్లు ఆయా గ్రామాలు ప్రజలు వేడుకున్న అధికారులు స్పందించి పనులు ప్రారంభించి మధ్యలోనే వదిలేశారని తండా ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాత్రి సమయాల్లో గుంతలు కనిపించక వాహనదారులు తరచూ ప్రమాదాలకు గురవుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఈ రోడ్డును మరమ్మత్తులు చేయాలని కోరుతున్నారు.



తేలికపాటి వర్షానికి బురదమయంగా మారిన రోడ్డు

# నిండుకుండల జల్ పల్లి పెద్ద చెరువు

## అలుగు పారుతూ కార్గో రోడ్డు జలమయం



**జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఆగస్టు 08):** గత రాత్రి కురిసిన వర్షానికి జల్ పల్లి పెద్ద చెరువు నిండుకుండలా మారింది. దీంతో చెరువు నీరు అలుగు పారుతూ జల్ పల్లి చెరువుకు అనుసంధానంగా ఉన్న ఉందాసాగర్ లో కలుస్తోంది. మరోపక్క చెరువు పూర్తిగా నిండి ముత్యాలమ్మ ఆలయ సమీపం నుండి నీరు కార్గో రోడ్డు పై పారడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మరోపక్క చెరువు నీరు రోడ్డుపైకి రావడంతో చిన్నారులు ఉత్సాహంగా చేపలు పడుతున్నారు. గతంలో జల్ పల్లి పెద్ద చెరువు పూర్తిగా నిండితే జల్ పల్లి గ్రామం, శ్రీరామ కాలనీ, లక్ష్మీగూడా ప్రాంతాలు జలమయం అయ్యేవని, ప్రస్తుతం అలాంటి ప్రమాదం లేదని అధికారులు చెబుతున్నారు.



# కూలిన గోడను పరిశీలించిన రామక్రిష్ణారెడ్డి..



మణికొండ, మేజర్ న్యూస్ (ఆగస్టు 8): మణికొండ మున్సిపల్‌లోని చిత్రపురి కాలనీలో రాత్రి కురిసిన భారి వర్షానికి కైరోస్ స్కూల్ పక్కన ఉన్న గోడ కూలిపోవడంతో శుక్రవారం నాయకులు రామక్రిష్ణారెడ్డి తదితరులతో కలిసి సంఘటన స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ అధికారులు వర్షాకాలంలో తగు చర్యలు తీసుకొని ప్రజల ప్రాణాలను కాపాడాలని అన్నారు.

# మేడ్చల్‌లో మెడిసిటీ గ్రూప్ సూపర్ స్పెషాలిటీ సేవల ఆరంభం

● మొట్టమొదటి వాస్క్యులర్ సర్జరీ విభాగం ● మెడినోవా హాస్పిటల్‌లో ప్రారంభం





**మేడ్చల్ మేజర్ న్యూస్, (ఆగస్టు,08):** మేడ్చల్ ప్రాంతంలో అత్యాధునిక సూపర్ స్పెషాలిటీ వైద్యసేవలను అందుబాటులోకి తెచ్చిన మెడిసిటీ గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్, తన అనుబంధ మెడినోవా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ద్వారా వైద్యరంగంలో కొత్త అధ్యాయాన్ని ప్రారంభించింది. మూడు దశాబ్దాలుగా ప్రజలకు సేవలందిస్తున్న మెడినోవా, ఇప్పుడు మెడిసిటీ గ్రూప్‌లో భాగస్వామ్యమైంది.
ఈ సందర్భంగా శుక్రవారం నిర్వహించిన విలేఖరుల సమావేశంలో మెడిసిటీ సీఈఓ ఇనిష్ మెర్చంట్ మాట్లాడుతూ – "ఇప్పటివరకు సూపర్ స్పెషాలిటీ చికిత్సల కోసం రోగులు హైదరాబాద్ నగరానికి వెళ్లాల్సి వచ్చేది. ఇకపై మేడ్చల్‌లోనే అడ్వాన్స్ కాథ్ ల్యాబ్‌తో కూడిన కార్డియాలజీ, మెడికల్ గ్యాస్ట్రోఎంటరాలజీ, యూరాలజీ, న్యూరాలజీ, వాస్క్యులర్ సర్జరీ, న్యూరో సర్జరీ, ప్లాస్టిక్ సర్జరీ వంటి అన్ని ఆధునిక వైద్యసేవలు అందుబాటులో ఉంటాయి" అని తెలిపారు. జాతీయ వాస్క్యులర్ డే సందర్భంగా, వాస్క్యులర్ & ఎండోవాస్క్యులర్ సర్జన్ డాక్టర్ సత్యేంద్ర రామ్‌నాథ్ ఆధ్వర్యంలో, మేడ్చల్ పట్టణంలోనే మొదటిసారి వాస్క్యులర్ సర్జరీ విభాగాన్ని ప్రారంభించారు. ప్రత్యేకతగా, ఈ విభాగాన్ని చేగుంట మండలం, కర్నాలపల్లి గ్రామానికి చెందిన వృద్ధురాలు కుమ్మరి లక్ష్మి చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. ప్రజల ఆరోగ్య సంక్షేమం కోసం అత్యాధునిక, చౌకైన వైద్యసేవలను అంకితభావంతో అందించేందుకు మెడిసిటీ గ్రూప్ – మెడినోవా హాస్పిటల్ కట్టుబడి ఉందని హాస్పిటల్ ప్రతినిధులు తెలిపారు.

# "బీసీలకు న్యాయం చేసిన పార్టీ బీజేపీయే" బచ్చు విష్ణు ప్రియ

### మంత్రి సురేఖ వ్యాఖ్యలపై... మేడ్చల్ బీజేపీ నాయకురాలి విమర్శలు



**మేడ్చల్,మేజర్ న్యూస్ (ఆగస్టు 8):**
మేడ్చల్ పట్టణ సీనియర్ బీజేపీ నాయకురాలు బచ్చు విష్ణు ప్రియ, మంత్రి సురేఖ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. శుక్రవారం ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్‌లో ఆమె మాట్లాడుతూ, "కుల వివక్షపై మాట్లాడే ముందు మీ కాంగ్రెస్ పార్టీ చరిత్రను పరిశీలించండి" అని సవాల్ విసిరారు. "ప్రస్తుతం దేశంలో 71 మంది మంత్రుల్లో 42 మంది వెనుకబడిన తరగతులకు చెందినవారే ఉన్నారు. వారిని మంత్రులుగా చేసినది బీజేపీనే. మరి తెలంగాణలో కాంగ్రెస్ హయాంలో ఎంతమంది బీసీ మంత్రులు ఉన్నారో మంత్రి సురేఖ సమాధానం చెప్పాలి. దేశ ప్రధానిగా బీసీ వర్గానికి చెందిన వ్యక్తిని చేసిన గౌరవం కూడా బీజేపీకే దక్కింది. ద్రౌపది ముర్మగారిని రాష్ట్రపతిగా చేసిన ఘనత కూడా బీజేపీదే" అని బచ్చు విష్ణు ప్రియ తెలిపారు. అలాగే, "ఎస్సీ వర్గీకరణ కలను సాకారం చేసింది బీజేపీనే. గతంలో 'రాష్ట్రపతి'ని 'రాష్ట్ర పత్ని' అని అవమానకరంగా వ్యవహరించిన వారు ఎవరో అందరికీ తెలుసు. ద్రౌపది ముర్మ గారు ఒక ఆదివాసి బిడ్డ, దేశ ప్రథమ పౌరురాలు. ఆమె స్థితిని గుర్తుచేస్తూ కించపరిచేలా మాట్లాడటం దేశాన్నే అవమానించినట్టే" అని ఆమె వ్యాఖ్యానించారు.

# చిర్యాల్ ఆలయంలో వరలక్ష్మి వ్రతాలు



**కీసర,మేజర్ న్యూస్,(ఆగస్ట్ 8):**
శ్రావణ శుక్రవారం వరలక్ష్మీ వ్రత పూజా పురస్కరించుకుని శ్రీశ్రీశ్రీ చీర్యాల లక్ష్మీ నృసింహస్వామి దేవస్థానంలో ఆలయ ఫౌండర్ & చైర్మన్ మల్లారపు లక్ష్మీనారాయణ దంపతులు పూజా కార్యక్రమాలను వైభవంగా నిర్వహించారు. శ్రావణ శుక్రవారం చైర్మన్ దంపతుల చేతుల మీదుగా వేద పండితుల మంత్రోచ్చారణ మధ్య ఘనంగా జరిగాయి. భక్తులు ఈ వ్రత కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొని వాళ్ళ మొక్కులు చెల్లించుకున్నారు. శ్రావణమాసం శుక్లపక్షంలో పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారాన్ని వరలక్ష్మీ వ్రతంగా జరుపుకోవడం ఒక హిందూ ఆచారమన్నారు. వరలక్ష్మీ దేవత విష్ణు మూర్తి భార్య. హిందూ మతం ప్రకారం ఈ పండగ విశిష్టమైనది. వరాలు యిచ్చే దేవతగా వరలక్ష్మీ దేవిని కొలుస్తారు. ఈ పూజలు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల్లో అధికంగా స్త్రీలు కొలుస్తారు. ఈ పండగను ముఖ్యంగా వివాహమైన మహిళలు నిర్వహిస్తారు. ఈ రోజున దేవతను పూజిస్తే అష్టలక్ష్మీ పూజలకు సమానం అనే నమ్మకంతో కుటుంబ సభ్యులు కూడా పాలుపంచుకుంటారు. ముఖ్యంగా మంచి భర్త, కుమారులు కలగాలని కూడా అమ్మాయిలు పూజిస్తారు. ఈ దేవతను పూజిస్తే అష్టైశ్వర్యాలు అయిన సంపద, భూమి, శిక్షణ, ప్రేమ, కీర్తి, శాంతి, సంతోషం, శక్తి వంటివి లభిస్తాయని ప్రగాఢ విశ్వాసమని పండితులు తెలియజేశారు.

# ఘనంగా వరలక్ష్మి పూజలు...

**బొంరాస్ పేట్, మేజర్ న్యూస్ (ఆగస్టు 08):**
శ్రావణ మాసం మూడో శుక్రవారం పురస్కరించుకొని, దుద్యాల మండల కేంద్రంలొ ఘనంగా వరలక్ష్మి వ్రత పూజలు నిర్వహించారు. గ్రామంలోని నేతాజీ విద్యా నికేతన్ పాఠశాలలో పాఠశాల కరస్పాండెంట్ రఘు యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు, అనంతరం పాఠశాలలో విద్యార్థులకు స్వీట్లు,పండ్లు పంపిణీ చేశారు. అలాగే గ్రామంలోని హనుమాన్ దేవాలయములో, గ్రామస్తుల తమ తమ ఇళ్లల్లో ప్రజలు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. అనంతరం పాఠశాలలోని విద్యార్థులకు విద్యార్థినిలు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్వేత,శ్రీనివాస్,ఎం. అనూష,పద్మ,డి. అనూష తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా నియోజకవర్గ ఇన్చార్జి తిరుపతిరెడ్డి పుట్టినరోజు వేడుకలు...



**బొంరాస్ పేట్, మేజర్ న్యూస్ (ఆగస్టు 08):** కొడంగల్ నియోజకవర్గం ఇన్చార్జి, రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ అనుముల రేవంత్ రెడ్డి సోదరుడు, అనుముల తిరుపతిరెడ్డి, పుట్టినరోజును సందర్భంగా మండల కేంద్రంలోని భూలక్ష్మి చౌరస్తా లో శుక్రవారం నాడు, తిరుపతిరెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. సందర్భంగా బాణాసంచలు, టపాకుల కాలుస్తూ మారు మోగించారు, అనంతరం కేక్ కట్ చేసి ఒకరికొకరు కేకులు పంచుకొని తినిపించుకొని సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజేష్ రెడ్డి, ఉపాధి హామీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గండీడ్ నరసింహులు గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు అంజీల్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి రామచంద్రారెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మల్లేష్, గ్రామ అధ్యక్షుడు రవి గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ దేశ నాయక్, మాజీ ఎంపీటీసీ నర్సింలు నాయుడు, మాజీ సర్పంచ్ డాక్య నాయక్, సీనియర్ నాయకులు గోవర్ధన్ రెడ్డి, కొవురి వీరేశం షావుకారి, అడ్వకేట్ సంతోష్ రావుకారి, శాలివాహన సంఘం మండల అధ్యక్షుడు కిష్టప్ప, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు బేగరి రాములు, హాజీ బాబా, కరీం, శేఖర్, బాబు మియా, సంతోష్ నాయక్, దోమ వెంకటయ్య, మహేందర్, తదితర పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# 'ప్రజల కథే నా ఆత్మకథ'

### పుస్తకాన్ని ఏనుగు సుదర్శన్ రెడ్డికి అందించిన దత్తన్న



**ఘట్‌కేసర్, మేజర్ న్యూస్ (ఆగస్టు, 08):** హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయను బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి నగరంలోని ఆయన నివాసంలో శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బండారు దత్తాత్రేయ తాను రచించిన ప్రజల కథే నా ఆత్మకథ పుస్తకమును ఏనుగు సుదర్శన్ రెడ్డికి బహుకరించారు.

# ఘనంగా పండుగ సాయన్న 165వ జయంతి



**బొంరాస్పేట్ మేజర్ న్యూస్ శుక్రవారం (08)**
ఘనంగా పండుగ సాయన్న 160 వ జయంతి, సందర్భంగా మండల కేంద్రంలోని భూలక్ష్మి చౌరస్తా లో శుక్రవారం నాడు మండల పరిధిలోని వివిధ గ్రామాల చెందిన ముదిరాజ్ సోదరులు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు కలిసి ఘనంగా జయంతి నిర్వహించారు. ఈ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి పండుగ సాయన్నను గుర్తు చేసుకున్నారు. సందర్భంగా ఆయన ప్రజలకు మేలు చేసిన విషయాలను త్యాగాలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు బాబాయ్ నాయుడు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజేష్ రెడ్డి, ఉపాధి హామీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గండీడు నరసింహులు గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు అంజిల్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి రామచంద్రారెడ్డి, బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కోట్ల యాదగిరి, మాజీ ఎంపిటిసి నర్సింలు నాయుడు, తిరుపతయ్య, తదితరు నాయకులు పాల్గొన్నారు.

# పత్తి, మొక్కజొన్న పంటలలో యూరియా వాడకంలో రైతులు జాగ్రత్తలు పాటించాలి

– వ్యవసాయ సహాయ డివిజనల్ అధికారిణి శోభారాణి



ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (ఆగస్టు 08):ఆమనగల్లు వ్యవసాయ సహాయ సంచాలకుల పరిధిలోని, సన్నా చిన్నకారు రైతన్నలు యూరియా వాడకంలో తగు జాగ్రత్తలు తీసుకోవలసిన అవసరం ఉందని శోభారాణి సూచించారు. ఆమనగల్లు వ్యవసాయ డివిజన్ పరిధిలో గల ఆమనగల్, కడ్తాల , తలకొండపల్లి, మాడుగుల గ్రామాలలో పత్తి, మొక్కజొన్న, వరి పంటలను ఒక లక్ష 15 వేల ఎకరాలలో సాగు చేయడం జరిగిందని తెలిపారు. ఈ పంటలకు రసాయన ,ఎరువుల వాడకం గురించి వ్యవసాయ శాఖ క్రింది విధంగా సలహాలు అందిస్తుందని పేర్కొన్నారు. వరి ఒక ఎకరాకు, ఒక బస్తా డి ఏ పి , 30 కిలోల యూరియా, 15 కిలోల పొటాషియం, మొదటి దఫాగా దుక్కిలో వేసుకోవలసి ఉంటుందన్నారు. యూరియాను పిలకల దశలో 30 కిలోల యూరియా, 15 కిలోల న్యూ రేట్ ఆఫ్ పొటాష్ పొట్ట దశలో వేయవలసి ఉంటుందికానీ, రైతులు ఒక ఎకరాకు మూడు బస్తాల యూరియాను, పొలంలో నీరు ఉంచి పంట వివిధ దశల్లో చల్లుతున్నారు. దీనివలన యూరియా నీటిలో కరిగి వృధా అయిపోతున్నది అందుచేత రైతులు బురద పదనులో యూరియా వేయవలసినదిగా, వ్యవసాయ శాఖ సలహా ఇస్తుందని తెలియజేశారు. మొక్కజొన్న ఒక ఎకరాకు ఒక బస్తా డి ఏ పి, 45 కిలోల యూరియా ,25 కిలోల న్యూ రేట్ ఆఫ్ పొటాషియం దుక్కిలో వేసుకోవాలి, 45 కిలోల యూరియా మోకాలు ఎత్తు దశలో, 45 కిలోలు కంకి దశలో వేసుకోవాలి కానీ రైతులు రెండు నుంచి మూడు బస్తాల యూరియాను పంట ఒక్కొక్క దశలో వాడుతున్నారు. దీనివలన మొక్కజొన్న పంట యొక్క ఆకులలో పత్ర హరితము పెరిగి పురుగులను ఆకర్షిస్తుంది కాబట్టి మునుపెన్నడు లేని విధంగా మొక్కజొన్న పంటలో చీడపీడల సమస్య అధికం అయింది కాబట్టి రైతులు మొక్కజొన్న పంటకాలం మొత్తానికి రెండు బస్తాల యూరియాను వేస్తే సరిపోతుంది. పత్తి పంటలో ఎకరాకు ఒక బస్తా డి ఏ పి ,30 కిలోల యూరియా దుక్కిలో వేసుకోవాలి , 30 కిలోల యూరియాను తొలి పూత మొగ్గ దశలో మరియు ఇంకా 30 కిలోల యూరియాను మలిపూత దశలో వేసుకోవలసి ఉంటుంది కానీ రైతులు ప్రతి పంటలో కాంప్లెక్స్ ఎరువులతో యూరియాను కలిపి వేయడం జరుగుతుంది దీనివలన రైతులకు పంట ఖర్చు భారం పెరుగుతుంది. రైతులు ముఖ్యంగా గమనించవలసినది ఏమనగా యూరియాను పంటలకు సిఫారసు చేసిన మోతాదు కంటే ఎక్కువగా వేయడం వలన, చీడ,పీడల బెడద అధికం అవుతుంది అంతేకాక భూమి లోపల ఉండే పోషకాలను మొక్కకు అందించే సూక్ష్మజీవులు చనిపోయి భూసారం తగ్గి పరిణామక్రమంలో భూమి నిస్సారం అవుతుందని ఆమె పేర్కొన్నారు మరిన్ని వివరాలకు స్థానిక వ్యవసాయ శాఖ కార్యాలయంలో సంప్రదించాలని వివరించారు.

# గండిపేట్ మండలంలో ఇంటింటా వరలక్ష్మి వ్రతం

వ్యాపారస్తులకు లక్ష్మీదేవి కటాక్షం



గండిపేట్, మేజర్ న్యూస్ (ఆగస్టు 08) శ్రావణ మాసం లో పౌర్ణమి కి ముందు రోజు వచ్చే శుక్ర వారం నాడు వరలక్ష్మి వ్రతాన్ని చేసే ఆచారం అనాదిగా వస్తుంది. వరలక్ష్మి వ్రతం సందర్భంగా గండిపేట్ మండలంలోని మహిళలు తెల్ల వారు జామునే నిద్రలేచి తమ వాకిళ్లలో కలాపు చల్లుకొని. గుమ్మాలకు మామిడి ఆకులు పూలతో తోరణాలు కట్టి. భక్తిశ్రద్ధలతో వరలక్ష్మి వ్రతాన్ని చేస్తారు. కులాలకు అతీతంగా చిన్న పెద్ద తారతమ్యం లేకుండా



మహిళలు ఒకరికి ఒకరు పసుపు బొట్టులు ఇచ్చిపుచ్చుకుంటారు. వరలక్ష్మి వ్రతం సందర్భంగా ఏ వీధిలో చూసిన పూలు పండ్లు పూజ సామాగ్రి దుకాణాల వద్ద హడావిడి కనిపించింది. మహిళల భక్తిని వ్యాపారస్తులు కాసులుగా మార్చుకొని అందిన కాడికి దోచుకున్నారు. పూలు పండ్లు పదుల సంఖ్యలో ఉండే ధరలు ఏకంగా వందల రూపాయలకు పెంచేశారు. చేసేది ఏమీ లేక వ్యాపారస్తులు చెప్పిన ధరలకు వినియోగదారులు కొనుగోలు చేశారు. ప్రస్తుతం పండగల సీజన్ కావడంతో ప్రభుత్వ యంత్రాంగం ధరల నియంత్రణ చేస్తే బాగుంటుందని పలువురు మహిళలు తమ అభిప్రాయాన్ని తెలిపారు.

# ట్రాక్టర్ ఢీకొని వ్యక్తి మృతి – ఇద్దరికి గాయాలు








మాడ్గుల, మేజర్‌న్యూస్ (ఆగస్టు 08): మాడ్గుల మండలం నర్సంపల్లి గ్రామపంచాయతి పరిధిలోని చౌటకుంటతాండ సమీపంలో శుక్రవారం మధ్యాహ్నం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి దుర్మరణం చెందగా మరో ఇద్దరు గాయాలతో బయటపడ్డట్లు స్థానికులు తెలిపారు. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం నర్సంపల్లి గ్రామానికి చెందిన పోలె మొగులయ్య (45) తన భార్య లక్ష్మమ్మ, అన్నకుమారుడు పోలె ప్రశాంత్‌లతో కలిసి బైక్‌పై నర్సంపల్లి నుండి చౌటకుంటతాండ మీదుగా ఇర్విన్ ఆసుపత్రికి వెళ్తుండగా చౌటకుంటతాండ దాటిన అనంతరం వారు ప్రయాణిస్తున్న బైక్‌కు ముందు ఇర్విన్ వైపే వెళ్తున్న నర్సంపల్లి గ్రామపంచాయతికి చెందిన ట్రాక్టర్ ఎదురుగా చౌటకుంటతాండ వైపు వస్తున్న మరో ట్రాక్టర్‌కు సైడ్ ఇచ్చేందుకు వెనుకకు వేగంగా వచ్చి మొగులయ్య ప్రయాణిస్తున్న బైక్‌ను ఢీకొట్టినట్లు వివరించారు. ఈ ప్రమాదంలో మొగులయ్య కాలుపై బైక్ పడి తప్పించుకోలేక ట్రాక్టర్ కిందపడి అక్కడికక్కడే మృతిచెందగా మొగులయ్య భార్య లక్ష్మమ్మ, తన అన్న కుమారుడు పోలె ప్రశాంత్‌లు గాయాలతో బయటపడ్డట్లు స్థానికులు వివరించారు. కాగా ట్రాక్టర్ నడిపే వ్యక్తి చెవుల్లో హెడ్ సెట్ పెట్టుకోవడంతో వెనుక బైక్‌పై ఉన్నవారిని గమనించకపోవడం వల్లనే ప్రమాదం చోటుచేసుకున్నట్లు తెలిపారు. ఘటన స్థలాన్ని మాడ్గుల సి.ఐ వేణుగోపాల్ సందర్శించి మొగులయ్య మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కల్వకుర్తి ప్రభుత్వాసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# ప్రభుత్వ వైద్యుల నిర్లక్ష్యం గాజు పెంకుతోనే కుట్లు



మహేశ్వరం,మేజర్‌న్యూస్(అగస్టు 8): నందిగామ రవి వర్మ అనే బాలుడు గత నెల 27 తేదిన సాయంత్రం 4 గంటల సమయానికి ఆడుకుంటున్న సమయంలో గాజు పెంకు కూచుకుంది. దగ్గరలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళాగా ఆ రోజు డ్యూటీ లోనా డాక్టరు నిర్లక్యం వల అక్కడే ఉన్న వాచ్‌మెన్‌తో చికిత్స అందించగా అతను అబ్బాయికి కుట్లు వేయడంతో గాజు పెనూకు లోపలే ఉండిపోయింది.. గాయం అయిన కాలు వాపు రావడంతో భయంతో ఒక రెండు రోజులు గడిచిన అనంతరం మరల ఆసుపత్రికి తరలించగా మాత్రలు రాసి పంపించారు. మరల మూడు సార్లు వచ్చిన అదే పద్ధతిలో వచ్చిన బాలుడిని పంపించారు. కాలు వాపు వస్తుంది అని చూసి నైటింగేల్ ప్రైవేట్ ఆసుపత్రిలో స్కానింగ్ తిపియగా గాజు పెంకు ఉందిని చెప్పారు. సాయంత్రం అతనికి సర్జరీ చేసి గాజు పెంకు బయటకు తీసారూ . పేద ప్రజలు డబ్బులు పేటి ప్రైవేట్ ఆసుపత్రి వెళ్లలేక ప్రభుత్వ ఆసుపత్రికి వస్తే డాక్టర్లు ఇలా నిర్లక్ష్యం చేస్తే పేద ప్రజలు ఎక్కడికి వెళ్లాలి అన్ని ప్రశ్నించారు.అలాగే బాలుడిని చికిత్స చేసిన డాక్టర్ పైన తగిన చర్యలు తీసుకోవాలిని హాస్పిటల్ యజమాన్యని ప్రభుత్వ అధికారులను భారతీయ జనతా యువమోర్చా మండల అధ్యక్షుడు వనంపల్లి శ్రవణ్ కోరారు.

## ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రక్షాబంధన్ కార్యక్రమం




కందుకూరు, మేజర్ న్యూస్ (ఆగస్టు 08): మహిళలకు రక్షణగా ఉండాలని మహేశ్వరం, కందుకూర్ పోలీస్ స్టేషన్ లో శుక్రవారం ఎస్ఎఫ్ఐ నాయకుడు లలిత్ కుమార్ ఆధ్వర్యంలో రక్షాబంధన్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కే వై ప్రణయ్ హాజరై మాట్లాడుతూ... నేడు సమాజంలో స్త్రీలు తీవ్రమైన అణిచివేతకు గురవుతున్నారని వారిని కేవలం వంటింటికే పరిమితం చేయకుండా సమాజంలో వారిని సమానత్వంగా చూడాలి అన్నారు.

మనందరం కలిసి వారి హక్కుల కోసం పోరాటం చేయాలన్నారు. రాఖీ సందర్భంగా అన్నా చెల్లి అనుబంధం ఎప్పటికీ జీవితాంతం కలిసి ఉండాలన్నారు. రంగారెడ్డి జిల్లాలో చదువుతున్న ప్రతి ఒక్క విద్యార్థినికి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కీర్తన, తరుణ్, శ్వేత, శిరీష, రమ్య పాల్గొన్నారు.

## లోతట్టు ప్రాంతాల్లో హైడ్రా అధికారులు పర్యటన

మల్కాజిగిరి, మేజర్ న్యూస్: ఇటీవల కురుస్తున్న వర్షాలకు గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని మీర్జాలగూడ, చిన్మయి మార్గ్ తది తర ప్రాంతాలలో వరద నీరు పొంగి పొర్లి లోతట్టు ప్రాంతాలు జలమయమైనాయి. మల్కాజిగిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు విషయం తెలుసుకున్న స్థానిక బీఆర్ఎస్ నాయకులు మేకల రాము యాదవ్ నేతృత్వంలో జిహెచ్ఎంసి హైడ్రా సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని, సమ స్యలను పరిశీలించారు. వర్షాకాలంలో వరద ముంపు నివారణకు చర్యలు తీసుకుంటు న్నామని హైడ్రాధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి హైడ్రా సిబ్బంది తో పాటు స్థానిక నాయకులు చిన్మయి మార్గ్ కాలనీ వాసులు పాల్గొన్నారు.

## ఈనెల 22న ఈబీ5 వీసాలపై ప్రత్యేక సెమినార్

హైదరాబాద్, మేజర్ న్యూస్: అమెరికాలో స్థిర నివాసం కోసం పెట్టుబడి మార్గాన్ని ఎంచుకోవాలనుకునే భారతీయుల కోసం హైదరాబాద్‌లోని తాజ్ కృష్ణా హోటల్లో ఈనెల 22వ తేదీన ఇమ్మిగ్రెంట్ ఇన్వెస్టర్ ప్రోగ్రామ్‌పై ప్రత్యేక సెమినార్ నిర్వహించనున్నామని ప్రముఖ అమెరికా ఇమ్మిగ్రేషన్ న్యాయవాది నడదూర్ ఎస్ కుమార్ తెలిపారు. ఈ సెమినార్‌కు ప్రవేశం ఉచితం అన్నారు. అయితే, ముందస్తు నమోదు అవసరమన్నారు. ఈ సెమినార్ ద్వారా పెట్టుబడిదారులు, వృత్తి నిపుణులు, కుటుంబాలు ఈబీ–5 వీసా ప్రక్రియ, నియమావళి, పెట్టుబడుల ఎంపికలు, వలస అవకాశాలు తదితర అంశాలపై స్పష్టత పొందవచ్చన్నారు. ఈబీ–5 అర్హత నిబంధనలు, డైరెక్ట్ వెర్సస్ రీజినల్ సెంటర్ పెట్టుబడుల మధ్య తేడాలు, ఉద్యోగ సృష్టి అవసరాలు, టార్గెటెడ్ ఎంప్లాయ్మెంట్ ఏరియాలు, అవసరమైన డాక్యుమెంటేషన్, భారతీయ దరఖాస్తుదారులపై ప్రభావం చూపుతున్న తాజా మార్పులు ఈ సెమినార్లో ఉంటాయన్నారు.

# కీసరగుట్టలో ఘనంగా శ్రావణ శుక్రవారం వరలక్ష్మి వ్రతం

● శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో భక్తుల సందడి

**కీసర,మేజర్ న్యూస్ (ఆగస్టు 8):**

"శ్రావణ మాసం భక్తి, ఆధ్యాత్మికతకు ప్రతీక. వరలక్ష్మి వ్రతంలో పాల్గొన్న ప్రతి కుటుంబం ఐశ్వర్యం, సౌభాగ్యం పొందాలని అమ్మవారిని ప్రార్థిస్తున్నాం. భక్తులకు మరింత సౌకర్యాలు కల్పించేందుకు ఆలయ అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయి" అని ఆలయ చైర్మన్ తటాకం నారాయణ శర్మ తెలిపారు.శ్రావణ శుక్రవారం సందర్భంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రం కీసరగుట్ట శ్రీ రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానంలో వరలక్ష్మి వ్రతాన్ని ఆలయ అర్చకులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు మాత వరలక్ష్మి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ప్రాంగణం భక్తుల భజనలతో, మంత్రోచ్చారణలతో మారుమ్రోగింది.ఆలయ అర్చకులు భక్తులకు వరలక్ష్మి వ్రత మహిమను వివరించి, సంప్రదాయ పద్ధతిలో పూజలు, హారతులు నిర్వహించారు. అనంతరం భక్తులందరికీ తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో కట్టా సుధాకర్ రెడ్డి, చైర్మన్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు..

## డిసిసి ఉపాధ్యక్షుడు బోలుసాని భీంరెడ్డి

**కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (ఆగస్టు 08):**
ప్రజా పాలనలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు వచ్చి తీరుతుందని, డిసిసి జిల్లా ఉపాధ్యక్షులు బొలుసాని భీంరెడ్డి అన్నారు.

శుక్రవారం కులకచర్ల మండల కేంద్రంలో బీసీ కాలనీలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు గాదే జయమ్మ వెంకటేష్, కోడిమే నరసమ్మకి ముగ్గు వేసి ప్రొసిడింగ్ అందజేయడం జరిగింది. సందర్భంగా ఇందిరమ్మ కమిటీ సభ్యులు సుంకిరెడ్డి కృష్ణారెడ్డి, సత్యనారాయణ, చెలిమిళ్ళ ఆనందం, మాజీ సర్పంచ్ జోగు వెంకటయ్య, సీనియర్ నాయకులు తుప్పల్లి వెంకటేశం, జంగం కాశయ్య, ఐలగారి కృష్ణయ్య, గాదె మైపాల్, యాదయ్య, కర్రే వినోద్ ,బండని గోపాల్, తదితరులు పాల్గొన్నారు.







# వైభవంగా జన్మదిన వేడుకలు

● మేడ్చల్ ఎమ్మెల్యేను కలసిన రాగుల రమేష్ ముదిరాజ్

● అనాదలకు అన్నదానం



**కీసర,మేజర్ న్యూస్,(ఆగస్టు 08):** కీసరగుట్ట మాజీ ట్రస్ట్ బోర్డ్ సభ్యులు రాగుల రమేష్ ముదిరాజ్ పుట్టినరోజు వేడుకలు వైభవంగా జరిగాయి. శుక్రవారం రాగుల రమేష్ ముదిరాజ్ బీఆర్ ఎస్ నేతలతో కలిసి మేడ్చల్ శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డిని, మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిలను మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఆయన మొక్కను నాటి కీసరలోని మానసిక వికలాంగుల అనాధ ఆశ్రమంలో అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో మండల బీఆర్ ఎస్ అధ్యక్షులు జలాల్ పురం సుధాకర్ రెడ్డి, కీసర గ్రామశాఖ అధ్యక్షులు చినింగని బాల్ రాజ్, మాజీ సర్పంచ్ నాయకపు మాధురి పలువురు పాల్గొన్నారు.



# చెంగిచెర్లలో "త్రిధ కిచెన్" ప్రారంభం...



**మేడిపల్లి మేజర్ న్యూస్ ఆగస్టు 08**
బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని చెంగిచర్లలో నూతనంగా ఏర్పాటు చేసిన "త్రిధకిచెన్"ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి, మేడ్చల్ శాసన సభ్యులు చామకూర మల్లారెడ్డి హాజరై ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ త్రిధ కిచెన్" స్థానికులకు నాణ్యమైన మరియు రుచికరమైన ఆహారం అందించడానికి ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పీర్జాదిగూడ నగర మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి,మాజీ కార్పొరేటర్లు కొత్త చందర్ గౌడ్, కౌడే పోచయ్య,బోడుప్పల్ బీఆర్ఎస్ అధ్యక్షులు మంద సంజీవరెడ్డి,సీనియర్ నాయకులు కొత్త రవి గౌడ్,బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి, జావీద్ ఖాన్, మీసాల కృష్ణ, యూత్ అధ్యక్షులు పైళ్ల ప్రభాకర్ రెడ్డి,కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా పండుగ సాయన్న జయంతి



**దౌల్తాబాద్, మేజర్ న్యూస్(ఆగస్టు 08):** దౌల్తాబాద్ మండల కేంద్రంలోని శివాజీ విగ్రహం దగ్గర ఘనంగా పండుగ సాయన్న జయంతి వేడుకలను ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా పండుగ సాయన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు.ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం నాయకులు మాట్లాడుతూ.... పండుగ సాయన్న బహుజన వీరుడని దొరలను ఎదిరించి పేదోడికి పంచాడన్నారు. పేదల ఆకలి తీర్చిన దేవుడు ఆప్తుడు విస్మరించిన యోధుడు బహుజన ముద్దుబిడ్డ పండుగ సాయన్న అని అన్నారు.ఈ కార్యక్రమంలో కోట్ల హన్మంతు ముదిరాజ్, ఆశప్పముదిరాజ్,సంతోష్ కుమార్, బాల్ రాజ్,నరేందర్,అశోక్, రమేష్,వెంకటయ్య ముదిరాజ్,బసప్ప, ముదిరాజ్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# కరెంట్ షాక్‌తో యువరైతు

## మృతి చెందిన సంఘటన ముద్దాయిపేటలో

**యాలాల మేజర్ న్యూస్:(ఆగస్టు08)**



ముద్దాయి పేట గ్రామంలో శుక్రవారం ఉదయం చోటు చేసుకుంది.బాధిత కుటుంబ సభ్యులు గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.... గ్రామానికి చెందిన పాలేపల్లి రమేష్ గౌడ్(38) ఉదయం వ్యవసాయ భూమిలో వ్యవసాయం చేసుకుంటూ జీవనోపాధి కొనసాగిస్తున్నాడు. ఈ క్రమంలో శుక్రవారం ఉదయం పొలానికి నీళ్లు పెట్టాల్సిన ఉద్దేశంతో పొలానికి వెళ్లి సర్వీస్ వైర్ కింద పడి ఉండడం గమనించి దాన్ని సరి చేసే క్రమంలో కరెంట్ షాక్ గురై మరణించాడు. యువ రైతులు ముద్దాయి పేట గ్రామం శోకసంద్రంలో మునిగిపోయింది.రమేష్ గౌడ్ మృతితో అతని భార్య గౌరమ్మ,కొడుకు ప్రదీప్ గౌడ్ కుమార్తె శ్రీజ అనాధలయ్యారు.రమేష్ భార్య గౌరమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ విఠల్ తెలిపారు,బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# నేను నీకు రక్ష..నువ్వు నాకు రక్ష...

## రెయిన్ బో పాఠశాలలో ఘనంగా రాఖీ వేడుకలు




**బొంరాస్ పేట్, మేజర్ న్యూస్ (ఆగస్టు 08):**రాఖీ పండుగ పురస్కరించుకొని, శుక్రవారం బొంరాస్ పేట్ మండల కేంద్రంలోని రెయిన్ బో పాఠశాలలో విద్యార్థులు రాఖీలు కట్టుకున్నారు. నేను నీకు రక్ష.. నువ్వు నాకు రక్ష. మనం ఇద్దరం దేశానికి రక్ష అంటూ విద్యార్థులు ఒకరికొకరు రాఖీలు కట్టుకొని శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ పి. రాఘవేందర్ యాదవ్, ఉపాధ్యాయులు హైమద్,అన్వర్, జనార్దన్,స్వరూప, కవిత,అపర్ణ, సన,శ్రీలత,సాగరిక,సరస్వతి, తదితరులు పాల్గొన్నారు.